# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 204 | ఆదివారం 20-7-2025 | పేజీలు : 12 | వెల-3


**ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం**

**ఎక్కువ ప్లాస్టిక్ వాడితే క్యాన్సర్ బారినపడే ప్రమాదం**

**రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను అక్టోబర్‌లోపు తొలగిస్తాం**

**నేర రాజకీయాలు చేసేవాళ్లు ప్రజలకు అవసరమా.?**

**ఇంట్లో చెత్తను ఊడ్చినట్లుగానే నేరస్తులనూ ఊడ్చేయండి**

**-తిరుపతిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**రేణిగుంటలో ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రం పరిశీలన**

**తిరుపతిలో కపిలేశ్వరస్వామిని దర్శించుకుని ఆలయ పరిసరాలను సిబ్బందితో కలిసి శుభ్రం చేసిన సీఎం**

2లో





# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

**తిరుపతి,చీఫ్ బ్యూరో జూలై 19 పల్లె వెలుగు**

పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఎక్కువగా ఉపయోగిస్తే ప్రజలు క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో పర్యటించారు. ముందుగా రేణిగుంట సమీపంలోని తూకివాకంలోని ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఆతర్వాత తిరుపతి బయలుదేరి వెళ్లి కపిలేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పారిశుధ్య సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో భాగమవ్వండి**

యువత ఉత్సాహం చూస్తుంటే సంతోషంగా ఉంది. యువతే ఈ దేశానికి సంపద. ప్రపంచంలో ఎక్కడ చూసినా నూటికి 30 శాతం మంది మనవారే ఉన్నారు. పిల్లల్ని చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి. నేను కూడా తిరుపతిలోనే చదువుకున్నాను. తర్వాత ఎమ్మెల్యే అయ్యాను. అంచెలంచెలుగా ఎదిగి 4వ సారి ముఖ్యమంత్రి అయ్యానంటే ఏడుకొండల స్వామి ఆశీస్సులే కారణం. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యవ్వాలి. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే ఆరోగ్యంగా ఉంటాము. చెట్లు విరివిగా నాటాలి.



# ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్ హౌస్ ఐసిఎఐ!



గుంటూరుచీఫ్ బ్యూరో జులై 19 పల్లె వెలుగు

**2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్**

**ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించండి**

**పెట్టుబడుల కోసం పోటీపడతాం...**

**జనవరిలో అమరావతికి క్వాంటమ్ కంప్యూటర్**

**ఐసిఏఐ స్ఫూర్తి మెగా కాన్ఫరెన్స్ లో**

**రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్**

2లో

## నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: అమిత్ షా

అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతూ ముందుకు వెళుతున్నామన్న అమిత్ షా

మోదీ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థ నాలుగో స్థానానికి వచ్చిందన్న అమిత్ షా

2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతామన్న అమిత్ షా





2లో

# పైసలిస్తేనే ఫైల్ కదిలేది

- అవినీతికి పాల్పడుతున్న కొంతమంది అధికారులు
- ప్రతి పనికీ లంచం డిమాండ్ - ఏసీబీకి పట్టుబడుతున్నా మారని తీరు

# అన్యమతస్తులపై టీటీడీ వేటు... బండి సంజయ్ స్పందన

**నలుగురు అన్యమత ఉద్యోగులపై టీటీడీ వేటు**

**వారిని సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామన్న బండి సంజయ్**

**పవిత్ర స్థలంలో ఇతర మతస్తులకు స్థానం లేదని వ్యాఖ్య**

అన్యమతాలకు చెందిన నలుగురు ఉద్యోగులను టీటీడీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. టీటీడీలో పనిచేస్తూ క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్నట్టు విజిలెన్స్ విభాగం ఇచ్చిన నివేదక ఆధారంగా సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్లపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఎక్స్ వేదికగా బండి సంజయ్ స్పందిస్తూ... తమ డిమాండ్ మేరకు అన్యమతాలకు చెందిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని... ఇప్పటికీ తిరుమలలో హిందువులు కానివారు వందల మంది పనిచేస్తున్నారని అన్నారు.

2లో



**కుల గణన సర్వేడేటాను ప్రభుత్వానికి అందించిన నిపుణుల కమిటీ**

12లో



**కులగణన డేటాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**



# దేశాభివృద్ధిలో డిగ్రీలు కీలకం

**ఆచార్య జయంత్ ఎం.మోదక్**

**గైట్ అటానమస్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు**

2లో

**ఐటీసీ గోదాం ఆహుతి**



2లో

# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యం








అవార్డులు పారిశుధ్య కార్మికుల కృషితోనే 'జాతీయస్థాయిలో మన రాష్ట్రానికి ఐదు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం సంతోషాన్ని ఇస్తోంది. స్వచ్ఛ్ సూపర్ లీగ్ 2024-25కు తిరుపతి, గుంటూరు, విజయవాడకు గుర్తింపు దక్కింది. ఇందులో విజయవాడ దేశంలోనే 4వ స్థానంలో నిలవడం ఆనందంగా ఉంది. అలాగే గార్బేజ్ ఫ్రీ సిటీల్లో విజయవాడ 7వ స్థానంలో నిలిచింది. ఫైమిత్ర సురక్షిత్షెహర్ కేటగిరీలో విశాఖపట్నంకు మొదటి ర్యాంక్ వచ్చింది. ప్రామిసింగ్ స్వచ్ఛ షెహర్‌గా రాజమండ్రికి గుర్తింపు దక్కింది. ఈ అవార్డులు రావడానికి కారణమైన పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ ఉద్యోగులు, అధికారులు, ప్రజలు అందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. మీరే నిజమైన సమాజ సేవకులు. ప్లాస్టిక్‌ను నిర్మూలించాలనే థీమ్‌తో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్లాస్టిక్ భూతానికి ఎవరూ బలికావద్దు** 'పర్యావరణానికి ప్లాస్టిక్ అతిపెద్ద భూతంగా తయారైంది. ఈ భూతానికి ఎవరూ బలికాకూడదు. ఉదయం పళ్లు తోముకునే బ్రష్ నుంచి ఆహారం తినే ప్లేట్ వరకు అన్నింటా ప్లాస్టిక్ ఉంది. రోజు వాడి పడేసే బాటిళ్లు, కప్పులు, కవర్లు ప్రమాదకరమైనవి. ఇవి నీటిని, నేలను కలుషితం చేస్తున్నాయి. క్యాన్సర్ రావడానికి ప్లాస్టిక్ కారణం. భూమిలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువై వర్షం నీరు భూమిలోకి ఇంకదు. మొక్కలు మొలకెత్తవు. నీటి మూలాలు మూసుకుపోతాయి. భూగర్భ జలాలు పడిపోతాయి. ప్లాస్టిక్ వినియోగం పెరిగే కొద్దీ పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోజూ తినే ఆహారం, నీటిలో మనకు తెలియకుండానే మైక్రో ప్లాస్టిక్స్ కలిసిపోతోంది' అని సీఎం వివరించారు.

**విషవాయులతో శ్వాస సంబంధిత వ్యాధులు** ప్లాస్టిక్ తయారీ సమయంలోనూ, వాటిని కాల్చినప్పుడు వెలువడే విష వాయువులు శ్వాస సంబంధిత వ్యాధులకు దారితీస్తున్నాయి. క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు నదులు, కాలువలు, చెరువులకు శాపంగా మారాయి. జలచరాల మనుగడకు ముప్పుగా మారుతోంది. 120 మైక్రాన్ కన్నా తక్కువున్న ప్లాస్టిక్ బాగ్స్, వాడి వదిలే కప్పులు, ప్లేట్ల వాడకాన్ని ప్రతి ఒక్కరూ మానేయాలి. ప్లాస్టిక్ బదులుగా గుడ్డ సంచులు, మెటల్ స్ట్రాలు, కంపోస్టబుల్ ప్లేట్లు వాడకాన్ని ప్రోత్సహించాలి' అని సీఎం పిలుపునిచ్చారు. ఆగస్టు15 నాటికి ప్లాస్టిక్ రహితంగా రాష్ట్ర సచివాలయం 'ఆగస్టు 15 నాటికి రాష్ట్ర సచివాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అక్టోబర్ 2 కల్లా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, డిసెంబర్ నాటికి రాష్ట్రమంతా దీన్ని అమలు చేస్తాం. సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌ను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిషేధించాం. స్వయం సహాయ సంఘాల ద్వారా గుడ్డ సంచులు పంపిణీ చేస్తున్నాం. ఈ ప్రపంచంలో ఏదీ వేస్ట్ కాదు. ప్రతి దాని నుంచి సంపద సృష్టించవచ్చు. స్వచ్ఛతలో తిరుపతికి అవార్డు వచ్చింది. తిరుపతి పవిత్రమైన పుణ్యక్షేత్రం. దేశవిదేశాల నుంచి ఇక్కడి వస్తారు. ఈ ప్రాంతం పరిశుభ్రంగా లేకుంటే మనపై మంచి అభిప్రాయం ఉండదు' అని సీఎం తెలిపారు.

**స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర** 'స్వర్ణాంధ్ర సాధించాలంటే ముందు స్వచ్ఛాంధ్ర సాధించాలి. దీనికోసం సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సర్క్యులర్ ఎకానమీకి నమూనాగా తూకివాకంలో 300 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు పెట్టాం. వినియోగించిన నీటిని లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కింద పరిశుభ్రం చేసి పొలాలకు పంపుతాం. లక్షలు, కోట్లు పెట్టి కొనుగోలు చేసిన కార్లలో వచ్చి చెత్తను రోడ్లపై వేస్తారు. మనం పీల్చే గాలి బయటనుంచే కదా వచ్చేది? దాన్ని కలుషితం చేస్తే పీల్చి అనారోగ్య పాలవుతాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

**అక్టోబర్ 2 నాటికి పేరుకు పోయిన చెత్త తొలగింపు** '123 మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ వేరు వేసే కేంద్రాలు ఏర్పాటు చేశాం. ప్రతీ రోజూ 8,899 టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి. ఇందులో తడి వ్యర్థాలు 5,496 టన్నులు, పొడి వ్యర్థాలు 3,403 టన్నులుగా ఉంది. వీటి తరలింపు, రీయూజ్ సమర్ధంగా జరుగుతోంది. గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేయడంపై పెట్టిన శ్రద్ధ తొలగింపుపై పెట్టలేదు. 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త వేసి పోయింది. అక్టోబర్ 2 నాటికి 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తీయిస్తాం. ఈ ఏడాది డిసెంబర్‌కు 100 శాతం చెత్త క్లియర్ చేస్తాం.

**గ్రీన్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి** 'చిన్నప్పుడు కరెంటు లేక లాంతర్ వెలుతురులోనే చదువుకున్నాను. నేడు ఇంటిపైనే సోలార్ కరెంటు ఉత్పత్తి జరుగుతోంది. 20 లక్షల ఇళ్లపై సోలార్ కరెంటు అనుమతించాం. ఇల్లు, ఆఫీస్, పొలాలు కరెంటు ఉత్పత్తి చేసే కేంద్రాలుగా తయారవుతున్నాయి. ఒకప్పుడు కరెంటు బొగ్గుతో తయారయ్యేది. నేడు విండ్ కరెంటు వచ్చింది. గ్రీన్ ఎనర్జీపై నేను శ్రద్ధ పెట్టాను. గ్లోబల్ వార్మింగ్ వల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. దీనికి పరిష్కారం గ్రీన్ ఎనర్జీనే' అని ముఖ్యమంత్రి అన్నారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లుగానే నేరస్తులనూ ఊడ్చేయండి 'రాజకీయాలు కలుషితమయ్యాయి. నేర చరిత్ర ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్నారు. మీ ఇంట్లో చెత్తను ఊడ్చేసినట్లుగానే రాజకీయాల్లో ఉన్న మలినాన్ని కూడా క్లీన్ చేయాలి. నేర రాజకీయాలు మనకు అవసరమా? వాటిని అడ్డుకోలేమా? ప్రజలు ఆలోచన చేయాలి. 2019 ఎన్నికలకు ముందు నేను మోసపోయాను. సాక్షి అని పత్రిక పెట్టారు. దాంతో చేసేవన్నీ వెధవ పనులే. పేరు మాత్రం సాక్షి. బాబాయ్ గుండెపోటుతో చనిపోయాడని సాక్షిలో వేశారు. సాయంత్రానికి గొడ్డలిపోటు అని డ్రామాలాడారు. చివరకు నారాసుర చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టి పత్రికలో రాశారు. ప్రజలు అయ్యో పాపం అనుకున్నారు. మళ్లీ మళ్లీ మోసం చేస్తే మనం మోసపోవాలా' అని సీఎం ప్రశ్నించారు.

**చిత్తూరులో పులివెందుల రాజకీయం** ఇటీవల బంగారుపాళ్యం రైతుల దగ్గరకు వచ్చి హడావుడి చేశాడు. మన ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతో టన్ను మామిడికి టన్నుకు రూ.12 వేలు ఇచ్చేలా చేసింది. ప్రభుత్వం తరపున రూ.4 వేలు, కొనుగోలుదారులు రూ.8 వేలు చెల్లించే ఏర్పాట్లు చేశాం. రైతుల పరామర్శకు వచ్చి రోడ్లపై మామిడి పండ్లు పోసి పులివెందుల రాజకీయం చేశాడు. హత్యా రాజకీయాలు నా జీవితంలో లేవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని, ప్రజలకు భద్రతకు కల్పించాలని భావించాను. హింసా రాజకీయాలు నా దగ్గర కుదరవు. గత ఐదేళ్లలో ప్రజలకు స్వేచ్ఛ లేదు. ఎన్డీఏ వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నారు' అని అన్నారు.

**ప్రాజెక్టులు పూర్తిచేసి రుణం తీర్చుంటా** 'రాయలసీమకు నీళ్లు తెచ్చింది టీడీపీనే. హంద్రినీవా, నగరి, గాలేరు, తెలుగుగంగ ప్రారంభించింది ఎన్టీఆర్ . తెలుగుగంగ ద్వారా తిరుపతికి నీరు అందించాం. తిరుపతిలో గరుడ వారధి నిర్మించి మేమే. వారధిని అలిపిరి వరకూ తీసుకెళ్తే ఆ దుర్మార్గులు మధ్యలో ఆపే ప్రయత్నం చేశారు. అవిలాల చెరువు సుందరీకరణను అడ్డుకున్నారు. రూ.3,850 కోట్లతో హంద్రీనీవా పనులు చేసి నీళ్లు విడుదల చేశాను. త్వరలో కుప్పం వరకూ నీరు అందిస్తాం. వెంకన్న చెంతకు హంద్రీనీవా నీరు వస్తుంది. మల్లెమడుగు ప్రాజెక్టు, బాలాజీ రిజర్వాయర్ రావాలి. మూలపేట చెరువు, కల్యాణ డ్యామ్‌కు నీళ్లు తీసుకొస్తాం. సోమశిల , స్వర్ణముఖి లింక్ కెనాల్ తీసుకొచ్చి వాటిని బాలాజీ రిజర్వాయర్‌కు కలుపుతాం. వీటిమధ్యలో వేణుగోపాల సాగర్ వస్తుంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి నేను పుట్టిన చిత్తూరుజిల్లా రుణం తీర్చుకుంటా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పేద పిల్లలకు కుటుంబ పెద్దగా ఉంటా

పేదపిల్లలకు కుటుంబ పెద్దలా తాను అండగా ఉంటానని, ఇది దేవుడు తనకు ఇచ్చిన అవకాశమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజావేదిక సభలో పీ4 కార్యక్రమంపై సీఎం మాట్లాడారు. 'రాష్ట్రంలో 15 లక్షల నుంచి 20 లక్షల పేదకుటుంబాలను పైకి తీసుకురావాలన్న సంకల్పంతో ముందుకెళ్తున్నాం. 2029 నాటికికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీ ఆవిష్కృతం కావాలన్నది నా ఆశయం. ఈ పీ4 కార్యక్రమం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఆ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పీ4 కార్యక్రమం సాకారమవుతుంది. బంగారం లాంటి పిల్లలకు చేయూతనిస్తే వారిలో విశ్వాసం పెరిగి మరో 10 మందికి సాయం చేసే శక్తి వస్తుంది. పిల్లలకు అవకాశం కల్పించే బాధ్యత నాది...పైకొచ్చే బాధ్యత వారిది. ఇంతకంటే సంతోషం మరొకటి ఉండదు. నిన్ననే 40 మంది పారిశ్రామిక వేత్తలో సమావేశమయ్యాను. వారు వేల కుటుంబాలను దత్తత తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**బంగారు కుటుంబానికి ఎంపికైన డి.వినూత మాట్లాడుతూ...** నేను ఇంటర్ బైపీపీలో 986 మార్కులు సాధించాను. ప్రస్తుతం లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటున్నాను. నా చెల్లి అనిత ఇంటర్ పూర్తి చేసింది. నా తమ్ముడు గణేష్ 10వ తరగతి చదవుతున్నారు. మా అమ్మను 2014లో, నాన్నను కరోనా సమయంలో కోల్పోయాం. నాయనమ్మ, తాతయ్య సహకారంతో చదువుకుటుంటున్నాం. నేను మెడిసిన్, నా చెల్లి, తమ్ముడు సివిల్స్ చదవాలన్నది కోరిక. మాకు దారి చూపిస్తే చదువుకుని మంచిస్థాయికి వెళ్లి మరో మార్గదర్శిగా మారతాం.

**రోటరీక్లబ్ ప్రెసిడెంట్ రాజేంద్ర శెట్టి మాట్లాడుతూ....** వెంకటేశ్వరస్వామి ఇచ్చిన వరం సీఎం చంద్రబాబు. పీ4 కార్యక్రమాన్ని మంచి విజన్‌తో చంద్రబాబు రూపొందించారు. ఈ పీ4 ద్వారా ఏపీ మోడల్ స్టేట్‌లా మారుతుంది. రోటరీ క్లబ్ తరపున వినూతను, ఆమె చెల్లి, తమ్ముడు చదువు బాధ్యతలను తీసుకుంటాం.

**ఈశ్వరి, బంగారు కుటుంబం** 2019లో నా భర్త చనిపోయారు. నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అత్తింటి వారు సహకరించడం లేదు. పెద్ద కుమారుడు 8, చిన్న కుమారుడు 5వ తరగతి చదువుతున్నారు. నా పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరుతున్నాను. శ్రీనివాస్, రాస్ విజ్ఞానకేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఈశ్వరికి మా సంస్థ ద్వారా బ్యూటిషియన్ కోర్సు అందించి ఆర్థికంగా బలపడేందుకు అవకాశం కల్పిస్తాం. ఆమె ఇద్దరు పిల్లలను మా సంస్థ ద్వారా చదివిస్తాం.



## దేశాభివృద్ధిలో డిగ్రీలు కీలకం

డిగ్రీలు వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా దేశాభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తాయని బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్‌సీ)పూర్వ డిప్యూటీ డైరెక్టర్ ఆచార్య జయంత్ ఎం.మోదక్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని జీజీయూ ప్రాంగణంలోని గైట్ అటానమస్ కళాశాలలో శనివారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే-2025 వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం ఉన్నత విద్యనభ్యసించే వారి శాతాన్ని 50 శాతానికి పెంచే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జీజీయూ చాన్సలర్ చైతన్యరాజు, ప్రో చాన్సలర్ కె.శశికిరణ్ వర్మ, ఉపకులపతి యు.చంద్రశేఖర్, ప్రో వైస్ చాన్సలర్ కేవీబీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పైసలిస్తేనే ఫైల్ కదిలేది

జిల్లాలో కొంతమంది ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. ప్రతి పనికీ లంచం డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వారు అడిగినంత ఇవ్వకపోతే ఆ ఫైల్ ముందుకు కదలదనే అపవాదు ఉంది. జలగల్ల మాదిరిగా ప్రజలను పట్టి పీలుస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ధ్రువపత్రాల జారీకి, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్, ట్రాన్స్‌ఫార్మర్, పింఛన్లు, ఇళ్ల బిల్లుల మంజూరు కోసం అధికారులకు చేయితడపాల్సి వస్తుంది. లంచం ఇవ్వకపోతే ఆ పని చేయడం లేదు. రెవెన్యూ, హౌసింగ్, మున్సిపల్, వ్యవసాయ, విద్యుత్, ట్రెజరీ ఇలా అన్నిశాఖల్లో లంచావతారులు ఉన్నారు. కొంతమంది తమ అవసరాల కోసం అధికారులకు లంచాలిస్తూ పనులు చేయించుకుంటుంటే.. కొద్దిమంది మాత్రం అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయించి అవినీతి అధికారులు, ఉద్యోగుల ఆట కట్టిస్తున్నారు.

**కొన్ని ఉదాహరణలు..** - ఈ నెల 15న రూ.15 వేలు లంచం తీసుకుంటూ నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ తారక్‌నాథ్ ఏసీబీకి పట్టుబడ్డారు. పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి ప్లాన్ కోసం ఆయన రూ.20 వేలు డిమాండ్ చేశారు. రూ.15 వేలు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమ్య సారథ్యంలో సిబ్బంది చేసిన దాడుల్లో ఆయన అడ్డంగా పట్టుబడ్డారు. ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేయనున్న తారక్‌నాథ్ ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నారు. - గత నెల 23న ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలపై సాలూరు మున్సిపల్ కమిషనర్ జయరాం ఏసీబీకి పట్టుబడ్డారు. ఇదే మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన శంకరరావు 2023 ఆగస్టులో ఓ వ్యక్తి నుంచి రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. - తెర్లాం మండల గృహనిర్మాణ శాఖ ఏఈ ఎం.వెంకటేశ్వరరావు సైతం లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఇళ్ల బిల్లులు చెల్లించేందుకు ఆయన లంచం డిమాండ్ చేశారు. లబ్ధిదారులతో కుదిరిన ఒప్పందం మేరకు చివరివిడత రూ.20వేలు ఇస్తుండగా అవినీతి నిరోధకశాఖ డీఎస్పీ పి.రామచంద్రరావు తన సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నారు. ఓ లబ్ధిదారు బంధువు రామకృష్ణ ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. - నాలుగేళ్ల కిందట రాజాం ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మణరావు రూ.80 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయారు. రాజాం మున్సిపాలిటీ పరిధిలోని సారథి గ్రామానికి చెందిన టంకాల దిలీప్ అనే రైతు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం ట్రాన్స్‌కో ఏఈను ఆశ్రయిస్తే ఆయన రూ.1.20 లక్షలు డిమాండ్ చేశారు. రూ.80 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీనిపై దిలీప్ ఏసీబీని ఆశ్రయించడంతో ఏఈ అడ్డంగా బుక్కయ్యారు. -రెండేళ్ల కిందట రాజాం సబ్ ట్రెజరీ అధికారి గోవిందరాజులు ఏసీబీకి చిక్కారు. సంతకవిటి వ్యవసాయ విస్తరణాధికారి శ్యామల తన పెండింగ్ బిల్లుల కోసం ఎస్టీవో గోవిందరాజులును పలుమార్లు కలిశారు. బిల్లుల క్లియరెన్స్ కోసం ఆయన రూ.15 వేలు డిమాండ్ చేశారు. అడ్వాన్స్‌గా ఆమె రూ.5 వేలు ఇచ్చారు. అనంతరం ఏసీబీ అధికారులను సంప్రదించారు. వారి సూచనల మేరకు శ్యామల మిగతా రూ.10వేలు ఎస్టీవోకు అందిస్తుండగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి దాడిచేసి పట్టుకున్నారు.

**ఏసీబీని ఆశ్రయించండి** ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీని ఆశ్రయించండి. ఉద్యోగులు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని మీ దృష్టికి వస్తే మాకు సమాచారం ఇవ్వండి. మీ పేర్లు, వివరాలు గోప్యంగా ఉంచుతాం. అవినీతి అధికారులు, సిబ్బంది చర్యల్ని మాకు చెప్పేందుకు ప్రజలు ధైర్యంగా ముందుకు రావాలి.

### నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: అమిత్ షా

2027 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ శరవేగంగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ, 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి వేగవంతమైందని తెలిపారు.

గడిచిన పదేళ్లలో దేశాభివృద్ధి 60 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించినట్లు అమిత్ షా వెల్లడించారు. వాజ్ పేయి హయాంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, మోదీ పాలనలో నాలుగో స్థానానికి చేరుకుందని, త్వరలోనే మూడో స్థానానికి ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టేందుకు మోదీ సంకల్పించారని ఆయన పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఆర్థిక ర్యాంకింగ్స్‌లో అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే భారత్ కంటే ముందున్నాయని ఆయన గుర్తు చేశారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని అధిగమిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దీని కోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వాణిజ్య నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచ కంపెనీలను ఆహ్వానించడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

## ఐటీసీ గోదాం ఆహుతి

### విశాఖలో భారీ అగ్నిప్రమాదం..
### నిత్యావసర సరుకులన్నీ దగ్ధం
### కూలిన పైకప్పు.. కోట్లలో ఆస్తి నష్టం

విశాఖపట్నం జిల్లాలో ఐటీసీ కంపెనీకి చెందిన గోదాంలో శుక్రవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో అక్కడ నిల్వ చేసిన నిత్యావసర సరుకులన్నీ దగ్ధం అయ్యాయి. ఆస్తి నష్టం రూ. కోట్లలో ఉంటుందని అంచనా వేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. ఆనందపురం మండలం గండిగుండం-రామవరం రహదారిలో ఉన్న గోదాంలో రాత్రి సుమారు 12 గంటలకు మంటలు మొదలయ్యాయి. కొద్ది సేపటికే మొత్తం వ్యాపించాయి. ఇది గమనించిన సెక్యూరిటీ సిబ్బంది అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు. విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి నుంచి ఎనిమిది అగ్నిమాపక శకటాలు వచ్చాయి. శనివారం ఉదయానికి మంటలను పూర్తిగా అదుపు చేయగలిగారు. అయితే సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో గల ఈ గోదాంలో సరుకులన్నీ దాదాపు అగ్నికి పూర్తిగా ఆహుతయ్యాయి. పైకప్పు కూడా కూలిపోయింది. ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కోల్‌కతాకు చెందిన బాబీ ఘోష్, మరికొంతమంది ఈ గోదాంను లీజుకు తీసుకున్నారు. ఇక్కడి నుంచి ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు ఐటీసీ ఉత్పత్తులు సరఫరా చేస్తుంటారు. ఈ గోదాం కృష్ణా జిల్లా అవనిగడ్డ ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకుడు వికృతి శ్రీనివాసరావుదిగా స్థానికులు చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.



# ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్ హౌస్ ఐసిఎఐ!

ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐ సి ఎ ఐ ) అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిది. ఐసిఎఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ యవ్వనంగానే ఉంది. ఇది భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్ గా ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసిఎఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన "స్ఫూర్తి" పేరుతో నిర్వహించిన మెగా సిఎ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందింది. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇది. ఐసిఎఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసిఎఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుంది, భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐ సి ఏ ఐ ఉంటుంది.

**సిఎ కోర్సు నిబద్ధతతో కూడుకున్న విద్య** భారతదేశం గర్వించదగిన ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐ సి ఎ ఐ ) కుటుంబసభ్యులు అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నేను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్ గా సిఎ ప్రాధాన్యత నాకు తెలుసు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య. మా కుటుంబ వ్యాపారాల్లో సిఎల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సిఎ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించబడిన ప్రతి ఉద్యోగం కథలో సీఏ పాత్ర ఉంటుంది. మా ప్రభుత్వం సీఏల ఇన్‌పుట్‌లకు విలువ ఇస్తుంది, పాలనా నిర్ణయాలలో మేము సీఏలను సంప్రదిస్తాము. మీరు బ్యాలెన్స్ షీట్‌లను మాత్రమే ధృవీకరించరు, రాష్ట్ర ఆర్థిక వెన్నెముకను తయారు చేస్తారు. న్యూ ఏజ్ సీఏ అనేది కాలిక్యులేటర్ కంటే ఎక్కువ. నేటి సీఏలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచవ్యాప్తంగా అవగాహన, ఎ%శ్రీ% ఆధారిత కమ్యూనికేషన్, నైతికత కలిగి ఉండాలి.

**చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు** భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం. ఆశ్చర్యకరంగా గుంటూరు సిటీ వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా సిఎలను తయారుచేస్తోంది. డాక్టర్లు, ఇంజనీర్లకంటే సిఎ చదువుతున్న 10వేలమంది విద్యార్థుల సంఖ్య ఎక్కువ. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్డర్డ్ అకౌంటెంట్లు గుంటూరుకే సొంతం. గుంటూరు నుండి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు సి ఏ లు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటుతున్నారు. సిఎ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యం. సిఎ కోర్సు కష్టతరమైనది అయినప్పటికీ యువతను ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుంది. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సిఎ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టం.

**ఆర్థికాభివృద్ధిలో సిఎల పాత్ర కీలకం** సిఎ వృత్తిపన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుంది. ఆ బ్రెయిన్ పేరే చార్టర్డ్ ఎకౌంటెంట్. వికసిత్ భారత్ లో భాగంగా 2047నాటికి %వి%30 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది ప్రధాని మోడీజీ ఆకాంక్ష కాగా, అందులో %వి%2.4 ట్రిలియన్ సాధించాలన్నది ఆంధ్రప్రదేశ్ లక్ష్యం. ఇది కఠినమైనది అయినప్పటికీ అసాధ్యం కాదు. భారతదేశానికి గర్వకారణంగా నిలిచే భవిష్యత్ ఆర్థిక వృద్ధిలో భాగస్వామి కావడం ఎపి బాధ్యతగా భావిస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధిలో ఎపి ప్రస్తుత వాటా 4.85% కాగా, 2047 నాటికి 6.67%గా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గతంలో 10 నుంచి 12శాతం వరకు వృద్ధి రేటు సాధించి



# ప్రభుత్వం ఆసుపత్రుల్లో అధునాతన వైద్యం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యధికంగా గుండె ఆపరేషన్ లు కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో జరిగాయి.. జీజీహెచ్ కార్డియోథొరాసిక్ విభాగంలో 2017 నుంచి ఇప్పటి వరకు 1,400 మందికి గుండె శస్త్ర చికిత్సలను నిర్వహించినాము... అప్పటి డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, వైద్యఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ కృషి ఫలితం గా రూ.7.5 కోట్లతో నూతనంగా సిటీవీఎస్ విభాగం ప్రారంభమైంది. 2017 సెప్టెంబరు 23న నందికొట్కూరుకు చెందిన సాజీదా బీ (22) మహిళకు మొట్టమొదటిసారిగా గుండె ఆపరేషన్ నిర్వహించాము. అప్పటి నుంచి బైపాస్ సర్జరీ, వాల్వ్ రిప్లేస్మెంటు, బీటింగ్ హార్ట్ సర్జరీ, చిన్న కోత ఆపరేషన్లు, చిన్నపిల్లలకు హార్ట్ ఆపరేషన్లు, ఊపి రితిత్తుల శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించాము. సిటీవీ ఎస్ విభాగంలో రెండు మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు ఆరు పడకల ఐసీయూ, 20 సాధారణ పడకలు, హార్ట్ లంగ్ మిషన్ అందు బాటులో ఉన్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ఈ విభాగా న్ని కొనసాగిస్తున్నాము. ఉచితంగా అందించే ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలి.. పేదవారికి అధునాతన వైద్యం ఉచితం గా అందించాలనే వైపుగా పడిన అడుగులు మంచి ఫలితాలనిచ్చాయి... ప్రభుత్వాసుపత్రులలో మంచి అధునాతన సౌకర్యాలు ల్యాబ్ ఫెసిలిటీ మరియు ఐసియూ ఫెసిలిటీలో ఉంటాయి... మీరు ప్రతి చిన్నదానికి కార్పొరేట్ ఆసుపత్రులకు పోవాల్సిన అవసరం లేదు.. ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి మీకోసం చేస్తున్న ఈ సదుపాయాలను ప్రజలు ఉపయోగించుకోవాలి...30 ఏళ్ల కింద నేను రాను బిడ్డ సర్కారు దవాఖానకు అనే నానుడి ఉండేది ... కానీ ఇప్పుడు కాలం మారిపోయింది...

అన్ని అధునాతన సౌకర్యాలు ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా ఉన్నాయి ఏమంటే మనం కొంచెం ఓపికగా అక్కడ వైద్యం చేపించుకోవాలి అప్పుడు మనకు ఆర్థిక భారం తగ్గుతుంది...భారతదేశంలో అయ్యే వైద్యానికి ప్రభుత్వం ఖర్చు పెట్టేది కాక అవుట్ ఆఫ్ పాకెట్ ఎక్స్పెండీచర్ ప్రతి మనిషి పైన 64% పడుతుంది.. అంటే ప్రతి నూరు రూపాయలకు 64 రూపాయలు మనిషి జేబులోంచి వెళ్తూ ఉంది... ఇది తగ్గించాలి అంటే ప్రభుత్వ ఆసుపత్రులు ఇంకా పెరగాలి ప్రభుత్వ ఆసుపత్రులను ప్రజలు ఇంకా ఆదరించాలి.. డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి %మీా వీజప్ర గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు



## బాల అకాడమీ పాఠశాల నందు ఆసక్తికరంగా సాగిన ఊదారంగు ఆక్టివిటీ.







పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక బాల అకాడమీ పాఠశాలలో నేడు 19-07-2025శనివారం రంగులు - ప్రత్యేకతలు కార్యక్రమంలో భాగంగా వంగపండు రంగు ఆక్టివిటీ చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు వంగపండు దుస్తులు ధరించి, వంగపండు రంగు ఆట వస్తువులు తీసుకొని వచ్చారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల కరెస్పా%శీ%డెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత మాట్లాడుతూ ఇంద్రధనస్సు లోపలి అంచున ఉన్న ఏడవ రంగు వైలెట్ అనగా వంగపండు రంగు అని తెలిపారు. ఈ రంగు ని ఊదారంగు అనికూడా పిలుస్తారని తెలిపారు. వైలెట్ అనే మొక్క యొక్క పుష్పం నుండి ఈ పేరు వచ్చిందని అన్నారు. ఈ వంగపండు రంగు మాయాజాలన్ని, సమృద్ధి మరియు సంపదను సూచిస్తుంది తెలివిని మరియు నియంత్రణ శక్తిని పెంచే రసాయనాలను ఉత్పత్తి చేసే శక్తి గలది అని వంగపండు రంగు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరెస్పా%శీ%డెంట్ శ్రీ ఎం.జి.వి.రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత చిన్నారులు మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణ.





### జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్ పరిసరాలను పరిశుభ్రం చేసిన సాయిధ బలగాల అధికారులు, సిబ్బంది.

పల్లె వెలుగు నంద్యాల. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతీ మూడవ శనివారం "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లలో మరియు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్"కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సాయుధ బలగాల అధికారులు, సిబ్బంది పాల్గొని హెడ్ క్వార్టర్ నందు గల జిల్లా కార్యాలయ పరిసరాలు,మోటర్ వెహికల్ విభాగం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు, ఆయుధ విభాగం, కాన్ఫరెన్స్ హాల్ పరిసరాలు, డి సి ఆర్ బి, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ కార్యాలయం ఇలా అన్ని విభాగాల నందు గల సిబ్బంది ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. మన ఇల్లు లాగానే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడం కొరకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని, నేటి నుండి నాతోటి వారికి స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి కృషి చేస్తామని పోలీస్ అధికారులు తెలియజేశారు.



## అతి త్వరలోనే డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం ఎన్ ఎం డి ఫయాజ్.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణం 31 వ వార్డు మూసా నగర్ ఇస్లాంపేట నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలు వింటూ కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు . అనంతరం వారు మాట్లాడుతూ గత పాలకులు చేసిన అరాచకాలకు 31 వ వార్డు ఇస్లాంపేట డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని వర్షాల కారణంగా కాలువల మురికి నీరు రోడ్డుపైకి రావడం ప్రజలు వాటిని గత పాలకుల దృష్టికి తీసుకువెళ్లిన ఐదు సంవత్సరాలు ఎటువంటి అభివృద్ధి చేయకుండా ప్రజలకు సమస్యగా మారిన గత ప్రభుత్వ వైఖరిని ప్రజలు తమకు వివరించారని , అతి త్వరలో వార్డు యొక్క డ్రైనేజీ మరియు వీధి దీపాల సమస్యలను పూర్తి చేస్తానని ఫయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ దీపక్ రెడ్డి మరియు టిడిపి లీడర్లు అమానుల్లా, రవి , నరసింహులు, క్లస్టర్ ఇంచార్జ్ కొండారెడ్డి తదితరులు తెలుగుదేశం ముఖ్య నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి ఫరూక్



నంద్యాల ప్రతినిధి. జూలై 19 .పల్లె వెలుగు ):నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఐన "ప్రజా దర్బార్ "లో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. పలు రకాల సమస్యలతో వచ్చిన వారి నుండి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.



## అస్సాం లోని పేద మరియు మైనార్టీ వర్గాల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చడం వెంటనే ఆపాలి ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా దేశవ్యాప్త నిరసనలో భాగంగా నంద్యాల పట్టణంలోని స్థానిక గాంధీ చౌక్ నందు అస్సాంలోని పేదలు మరియు మైనార్టీలపై అస్సాంలోని బిజెపి ప్రభుత్వం బుల్డోజర్లతో వారి ఇళ్లను కూల్చడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ డి పి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు హఫీజ్ అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ అస్సాంలోని బిజెపి ప్రభుత్వం రాక్షతత్వంగా వ్యవహరిస్తుందని పేదలు, అణగారిన వర్గాల మరియు మైనార్టీ వారికి చెందిన ఇండ్లను బుల్డోజర్లతో కూల్చివేయడం అన్యాయమని ఇటువంటి మూర?పు చర్యలను మరియు రాజ్యాంగ విధ్వంస చర్యలను ప్రభుత్వం వెంటనే ఆపాలని, దీనిని ప్రతి ఒక్క భారతీయుడు తీవ్రంగా ఖండించాలని తెలిపారు. ఎస్ డి పి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ 2014 తర్వాత కేంద్రంలో మరియు అస్సాంలో అధికారంలో వచ్చిన బిజెపి కేవలం మత రాజకీయాలు చేస్తూ ముఖ్యంగా మైనార్టీలను హింసించి, మైనార్టీలను బూచిగా చూపించి మెజారిటీ ఓట్లు పొందాలనే ప్రయత్నంలో భాగంగానే ఎల్లవేళలా మైనార్టీలను ఇబ్బందులకు గురి చేస్తుందని అందులో భాగంగానే అస్సాంలోని 1080 మంది పేదల మరియు మైనార్టీ వర్గాల గృహాలను రాత్రికి రాత్రి కూల్చివేసి అక్కడ ఉంటున్న వారిని తరిమేయడం జరిగిందని తెలిపారు .దానికి వ్యతిరేకంగా స్థానికులు నిరసన వ్యక్తం చేస్తే పోలీసులతో లాఠీచార్జ్ చేయించి ఫైరింగ్ కూడా జరపడం చాలా హేయమైన చర్య అని తెలిపారు . ఇటువంటి మతోన్మాద పార్టీని ప్రతి ఒక్కరూ కలిసి వ్యతిరేకించాలని మరియు ఈ బీజేపీ సిద్ధాంతాలను భూస్థాపితం చేసే వరకు సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతుందని మరియు ముఖ్యంగా ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో అక్కడ బాధితులకు సహాయ అర్థం గా ముందుంటామని తెలిపారు. వెంటనే అస్సాం ప్రభుత్వము ఇటువంటి హేయమన చర్యలను ఆపాలని, కూల్చిన ఇళ్లను తిరిగి నిర్మించి ఇవ్వడం వారి బాధ్యత అని,వెంటనే బాధితులకు సహాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర నాయకులు బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ దేశంలో ఎల్లవేళలా మైనార్టీలను,కమ్యూనిస్టులను రైతులను, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వం గద్దె దిగేదాకా పోరాడుతామని, బిజెపికి వ్యతిరేకంగా ఎవరు పోరాడిన వారికి అండగా ఉంటామని తెలుపుతూ అస్సాంలోని బాధితులకు వెంటనే న్యాయం జరిగేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ వి హనీఫ్ ఉపాధ్యక్షులు మాజిద్ ఖాన్ కార్యదర్శి సులేమాన్,సుల్తాన్ అసెంబ్లీ నాయకులు అక్తర్ హుస్సేన్,రిజ్వాన్ ఆలం, కరీముల్లా, సోహైల్, సిద్ధిక్ తదితర నాయకులు పాల్గొన్నారు.





## మునిసిపల్ కమిషనర్ ని కలిసిన ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా



ప్రొద్దుటూరు జూలై 19 పల్లె వెలుగు ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు నందు అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆ వార్డు కౌన్సిలర్ ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష శనివారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు మునిసిపల్ కమిషనర్ ను కలిసి పెండింగ్ పనులపై చర్చించటం జరిగింది. మైదుకూరు రోడ్డు లోని సైడ్ కెనాల్స్ ద్వారా మురుగునీరు సరిగా ప్రవహించటం లేదని పాత్ హోల్స్ ఏర్పాటు చేసి పూడికలు తీస్తే సమస్య పరిష్కారం అవుతుందని అందుకు త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. అలాగే అవుట్సోర్సింగ్ కార్మికులు గత కొద్ది రోజుల నుండి విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొనడం వలన పట్టణంలో పారిశుద్ధ్యం అటక ఎక్కిందని అందుబాటులో ఉన్న కార్మికులతో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేయించాలని ఆయన కమిషనర్ ను కోరారు. ఔట్సోర్సింగ్ కార్మికుల డిమాండ్లను తెలియజేసే దిశగా కమిషనర్ నివేదిక ప్రభుత్వానికి ఒక లేఖ రాయాలని ఆయన కోరారు.

## మరో నయీంలా మైనంపల్లి వ్యవహరిస్తున్నారు: దాసోజు శ్రవణ్

కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మరో నయీం మాదిరి మైనంపల్లి వ్యవహరిస్తూ... బీఆర్ఎస్ కార్యకర్తలను భయాందోళనలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ లో రౌడీయిజానికి అడ్డూ అదుపూ లేదని చెప్పడానికి మల్కాజ్ గిరి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనమని అన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని శ్రవణ్ మండిపడ్డారు. ఇది రౌడీ పాలనా? లేక ప్రజాపాలనా? అనేది సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మైనంపల్లిలో మార్పు వస్తుందేమోనని ఇన్నాళ్లు ఎదురు చూశామని... కానీ ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. ఈరోజు గాంధీభవన్ లో మాట్లాడుతూ కేటీఆర్, బీఆర్ఎస్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని చెప్పారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి.





**ఓపి సేవలను మరింత పెంచాలి..**
**డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ.**

**మహానంది, పల్లె వెలుగు** వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని,ఆరోగ్య కేంద్రంలో ఓపి సేవలను మరింత పెంచాలని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మాతా శిశు సంరక్షణలో వైద్య సిబ్బంది మరింత బాధ్యతగా పనిచేస్తూ నాణ్యమైన సేవలను అందించాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రతను పాటించాలన్నారు.ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.104 సేవలను గ్రామీణ ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తప్పవు అన్నారు. గిరిజన ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, జె ఎస్ వై, జె ఎస్ ఎస్ కె పథకాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరెడ్డి,ఎంపీహెచ్ఈఓ రవికుమార్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ చెరువుకు జలహారతి ఇచ్చిన చైర్మన్, అధికారులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 19 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామానికి సంబంధించి బ్రాహ్మణ చెరువులో జల వనరుల శాఖ డీఈ మురళీకృష్ణ ఏఈ అర్జున్ సింగ్, నీటి సంఘం అధ్యక్షులు మద్దినేని పాల శంకర్ ఆధ్వర్యంలో జలహారతి కార్యక్రమాన్ని చేపట్టారు. గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా పంట కాలువలకు సాగునీటిని విడుదల చేశారు. అనంతరం బ్రాహ్మణ చెరువు చైర్మన్ పాల శంకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలయాల్లో దేవతామూర్తులకు పూజలు చేసిన విధంగా సాగునీటి ప్రాజెక్టులు చెరువుల వద్ద కూడా గంగమ్మకు జలహారతులు ఇచ్చే విధంగా సాంప్రదాయం రావాలని అన్నారు. తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా ఉన్న లీకేజీ కారణంగా బండి ఆత్మకూరు మండలంలో మొట్టమొదటిసారిగా నారాయణపురం గ్రామంలోని బ్రాహ్మణ చెరువు నిండిపోయి నీటితో కళకళలాడుతూ ఉంది. చెరువు నిండేందుకు ప్రధానంగా చెరువు చైర్మన్ బాల శంకర్ విశేషంగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ కృష్ణుడు, వెంకటసుబ్బయ్య ఖాదర్ బాషా, నాగిరెడ్డి, అనంతయ్య, నీటి సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం

**జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్**



**బండి ఆత్మకూరు మళ్లీ వెలుగు జూలై 19:** ప్లాస్టిక్ ను నిర్మూలించి స్వచ్ఛమైన సమాజాన్ని స్థాపించుకుందామని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం బండి ఆత్మకూరులో జరిగిన అవగాహన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజలందరూ సమైక్యంగా సోదర భావంతో కలిసి ప్లాస్టిక్ ను నిర్మించి స్వచ్ఛమైన సమాజాన్ని స్థాపించుకుందామని అన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వెళ్లాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి అనారోగ్యాలు మన దరి చేరవని అన్నారు. బాధ్యత కలిగిన పౌరులందరూ సమాజం నుంచి ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి సమ సమాజం కోసం పాటుపడాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేలా బండి ఆత్మకూరు బస్టాండ్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ఉన్న పరిసరాల్లో ప్రజలకు అవగాహన కలిగే విధంగా ర్యాలీని చేపట్టారు. అనంతరం అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. మండల స్థాయిలో అది ఉన్న అధికారులందరూ బస్టాండ్ ఆవరణలో ఉన్న హెూటల్ యజమానులతో ప్లాస్టిక్ వాడకం నిషేధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్, తహసిల్దార్ పద్మావతి, ఇంచార్జ్ ఎంపీడీవో రామకృష్ణవేణి, పశువైద్యాధికారి అనూష, మండల సర్వేర్ షాహిన్ పర్వీన్ సీనియర్ అసిస్టెంట్ నరసింహులు సర్పంచ్ సంధ్య, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, టిడిపి నాయకులు నందిపాటి నరసింహారెడ్డి, జాకీర్ ఖాన్, వీఆర్వోలు నాగేశ్వరయ్య, మౌలాలి, అబ్దుల్ కలాం ఈశ్వర్, వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి అక్బర్, అంగన్వాడీ వర్కర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ద్వారా పదవ తరగతి ఉర్దూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక నూన్‌పల్లిలో ఉన్న సిద్ధిఖీ ఎయిడెడ్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న ఉర్దూ విద్యార్థులకు ఉర్దూ సబ్జెక్టుకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా) స్టేట్ కన్వీనర్ సి. అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మజ్లిస్ ఉలమా వ అఇమ్మా నంద్యాల జిల్లా అధ్యక్షుడు హాఫిజ్ అంజాద్ బాషా సిద్ధిఖీ మాట్లాడుతూ, ఉర్దూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలోనూ, వారి విద్యాభివృద్ధికి సేవలు అందించడంలోనూ ఎల్లప్పుడూ ముందుండే ఏకైక ఉర్దూ సంస్థ ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ అని ప్రశంసించారు. విద్యార్థులు శ్రద్ధగా, ఆసక్తిగా చదువుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కలలను నిజం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆపోటా స్టేట్ కన్వీనర్ సి. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ప్రతి విద్యా సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా పదవ తరగతి ఉర్దూ విద్యార్థులకు ఉర్దూ సబ్జెక్టు మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేసే గౌరవం ఆపోటా సంస్థకు దక్కడం సంతోషకరమన్నారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ నుండి బెస్ట్ ఉర్దూ స్టూడెంట్ అవార్డు పొందాలని ఆకాంక్షించారు.

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ. 48.61 లక్షలు

**-ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి..**



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ లెక్కింపు నిర్వహించగా దేవస్థానానికి రూ.48,61,653 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం ప్రధాన ఆలయాల్లో భక్తులు 50 రోజులపాటు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించామన్నారు. ఆలయాల ద్వారా రూ.48,04,588 అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.32,782 గోసంరక్షణ ద్వారా రూ.24,283వేలు వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. అలాగే బంగారం 9 గ్రాముల 90 మిల్లీ గ్రాములు, వెండి 470 గ్రాములు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎండోమెంట్ ఆఫీసర్ మోహన్,ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి, ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్,పలు జిల్లాల శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్,తిరుమల బాలాజీ సేవా సమితి,శ్రీరామ సేవ ట్రస్ట్ సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



# బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి.

**సనాతన, మనువాద మతోన్మాదంపై ప్రజల్లో కి తీసుకెళ్లాలి.**
**ప్రజా పోరాటాల్లోకి ప్రజలను సమీకరించాలి.**
**సిపిఎం విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. ప్రభాకర్ రెడ్డి.**




**పల్లె వెలుగు నంద్యాల.** బిజెపి నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతిఘటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని టి. నరసింహయ్య భవన్ లో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు, విస్తృత స్థాయి సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఏసు రత్నం అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యతిథులుగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ధనలక్ష్మి లు హాజరయ్యారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, ఎం. నాగేశ్వరావు, రామచంద్రుడు, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, సనాతన మనువాద మతోన్మాద భావజాలన్నీ ప్రజల్లో చొప్పిస్తూ ప్రజల్లో, కార్మికుల్లో అనైక్యతను తీసుకొస్తుందన్నారు. ఈ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి బిజెపి చర్యలను ఎండగట్టాలన్నారు. రాష్టంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ మోడీ విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో పొగాకు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల ఆస్తులను కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలను అనుసరిస్తుందని, ఆదాని, అంబానీలకు సహజ వనరులను ప్రజా సంపదను కారు చౌకగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. రాష్టంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల అమలు ఆ కోవకు చెందినవేనన్నారు. సంక్షేమ పథకాలకు నిధుల కోత విధిస్తూ ప్రజా సంక్షేమాన్ని ఆటకకేక్కించే పనిని బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఆయన విమర్శించారు. రాబోయే కాలంలో బిజెపి, కూటమి ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని ఆయన సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ధనలక్ష్మి మాట్లాడుతూ బిజెపి నాయకత్వం లోని మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. బిజెపి మనువాద భావజాలన్నీ ప్రజల్లోకి చొప్పించి మతోన్మాదన్ని రేకెత్తించే పని చేస్తూ ప్రజల మధ్య అశాంతిని రేకెత్తించే దుచ్చర్యలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. కార్మికులకు సంబందించిన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కోట్లాది మంది కార్మిక వర్గం జులై 9 న జరిగిన దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనడం ప్రధాని నరేంద్ర మోడీ విధానాలకు చెంప పెట్టన్నారు. కార్మిక వర్గాన్ని పెట్టుబడి దారులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్ ల రద్దుకు కార్మిక వర్గం చైతన్యంతో పోరాటాల్లోకి వస్తున్నారన్నారు. కార్మిక వర్గం హక్కులను కాపాడటానికి వారిని ఐక్యం చేసి పోరాటాలకు సన్నద్ధం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్టంలో కూటమి ప్రభుత్వం మోడీ విధానాలను అనుసరించడం దురదృష్టకరమన్నారు. కార్మికుల పనిగంటలు 10 గంటలకు పెంచాలని ప్రభుత్వం జూన్ నెలలో జరిగిన క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం, మహిళలను రాత్రిళ్ల పూట పని చేయాలని నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య గా ధనలక్ష్మి అభివర్ణించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఆగష్టు 15 నుండి అమలు చేస్తున్నారని, తెలంగాణ, తమిళనాడు రాష్టాల్లో మాదిరి అమలు చేస్తామని చెప్పిన కూటమి నాయకులు ఎన్నికల ముందు చెప్పిన వాగ్దానాలను తుంగలో తొక్కుతున్నరని ఆమె వ్యాఖ్యానించారు. పల్లెవెలుగు, సిటీ సర్వీసులకే పరిమితం చేయకుండా రాష్ట్ర వ్యాప్త బస్సు లకు వర్తింప జేయాలని ఆమె డిమాండ్ చేశారు. అందుకు యుద్ధ ప్రాతిపాదికన 2 వేల బస్సు లను కొనుగోలు చేయాలని,10 వేల మందిని పర్మినెట్ ఉద్యోగులను తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళా సాధికారతను పెంచేందుకు బ్యాంక్ లో రుణాలు అప్పుల రూపంలో ఇస్తే వారు ఎక్కడి నుండి కడతారని ప్రశ్నించారు. మహిళలకు రుణాలతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటికరణను ఆపి చట్టాలను పటిష్టం చేయాలన్నారు.వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ధనలక్ష్మి డిమాండ్ చేశారు.

జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలం లోను గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కు ప్రజలను సమీకరించి పోరాటాల వైపు తీసుకురావాలన్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభమైన నేపథ్యంలో రైతంగానికి అవసరమైన విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రాజశేఖర్, రత్నమయ్య, ఎల్లయ్య, శ్రీకాంత్, శివరాం, రణధీర్, లక్ష్మణ్, కే ఎం డి గౌస్, తోట.మద్దులు, స్వాములు, స్వామన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేదల భవితకు బంగారు బాట కార్యక్రమం....తహసిల్దార్ మల్లికార్జున రావు.



**రుద్రవరం. పల్లె వెలుగు :** పేద ప్రజలకు బంగారు బాట %జూ%4 కార్యక్రమం అని తహసిల్దార్ మల్లికార్జున రావు తెలిపారు. శనివారం మండలంలోని ఆలమూరు గ్రామపంచాయతీలో మార్గదర్శి బంగారు కుటుంబాలు కార్యక్రమం లో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరిగినది. గ్రామంలో 50 బంగారు కుటుంబాలు ఎంపిక చేయడం జరిగింది. మార్గదర్శకులు 7 మంది ఉండటం జరిగినది. బంగారు కుటుంబాలకు మార్గదర్శకులు తోడ్పాటు అందించాలని తహసిల్దారు సూచించారు. ఇంకా ఎవరైనా బంగారు కుటుంబా లలో చేరుటకు అర్హులై ఉంటే చేర్చాలని సూచించారు . ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి అధ్యక్షత వహించడం జరిగినది మరియు పంచాయతీ సెక్రెటరీ జి పాములేటి,ఎంపీటీసీ దూదేకుల మీరాంబి , టిడిపి నాయకులు పత్తి లక్ష్మీనారాయణ ,పత్తి బ్రహ్మయ్య ,పత్తి బాచుపల్లి వెంకటసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా అండగా ఉంటాం..

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్ అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌ను సందర్శించిన మంత్రి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి ( %ూూరాజ్జ%)లో మంత్రి టీజీ భరత్ పర్యటించారు. ముందుగా , అచ్యుతాపురంలోని ఏపీఐఐసీ జోనల్ కార్యాలయంను సందర్శించి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మరియు ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయ ఇంజనీరింగ్ విభాగపు సిబ్బందితో, అనకాపల్లి జోన్ యందు ప్రస్తుతం జరుగుచున్న ప్రాజెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. నక్కపల్లి క్లస్టర్ యందు బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్ మరియు ఏ. ఎమ్. ఎన్ ఎస్ ప్రాజెక్టుల పురోగతి గురించి సిబ్బంది మరియు కాంట్రాక్టర్ లతో సమీక్షించారు. అచ్యుతాపురం సెజ్ లో గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్ట్ పనుల పురోగతి గురించి సమీక్ష చేశారు. ఏం ఎస్ ఎం ఈ పార్కుల అభివృద్ధి మరియు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన భూ కేటాయింపుల వివరాలు, సదరు ప్రాజెక్ట్ ల అమలు గురించి సమీక్ష చేశారు. అనంతరం అనకాపల్లి ఇండస్ట్రియల్ జోన్ పారిశ్రామికవేత్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి, వారు ప్రభుత్వం నుండి కోరుతున్న ఉపశమనములు, మరియు వారు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు గురించి చర్చించారు. అనంతరం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా అచ్యుతాపురం ఏ.ఈ. టి.ఎల్ కేంద్రాన్ని సందర్శించి, ప్రస్తుత వ్యర్థాల నిర్వహణ సామర్థ్యం మరియు వ్యర్థాల నిర్వహణ కెపాసిటీ పెంపు గురించి ఆరా తీశారు. అనంతరం పలు సంస్థలను సందర్శించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటుందన్నారు. అచ్యుతాపురం సెజ్ లోని పారిశ్రామికవేత్తలు తెలియజేసిన సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ వర్క్స్ చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్‌తో ఏడాదిలోనే తొమ్మిదిన్నర లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.




# అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టివేత

## ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు మండల పరిధిలోని దుపాడు గ్రామ పరిధిలో హంద్రీనీవా నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను గ్రామ రెవిన్యూ అధికారి సతీష్ చంద్ర తన సిబ్బందితో దాడులు చేసి పట్టుకొని తహసిల్దార్ కె ఆంజనేయులు ఎదుట హాజరు పరిచారు తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వానిబంధనలు ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి సతీష్ చంద్ర, గ్రామ రెవిన్యూ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు



# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి..

## ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి.




**మహానంది, పల్లె వెలుగు** పారిశుధ్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు ఇవ్వాలన్నారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఈఓఆర్డి నాగేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి సుపరిపాలన

## దివాకర్ రెడ్డి నగర్ లోమైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ చాంద్ భాషా ఆధ్వర్యంలో సుపరిపాలన.

**ఆదోని పల్లె వెలుగు జూలై 19** ఆదోని టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మీనాక్షీ నాయుడు మరియు టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆదేశాల మేరకు గడపగడపకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ సుపరిపాలన కార్యక్రమం చేపట్టడం జరిగింది.చాంద్ బాషా ఆదోని టీడీపీ అసెంబ్లీ మైనారిటీ కమిటీ సెల్ అధ్యక్షులు 255 బూత్ ఇంచార్జీ 19వ వార్డు దివాకర్ నగర్.



# ప్లాస్టిక్ నిషేధంతోనే పల్లెల్లో స్వచ్ఛత సాధ్యం..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక :** ప్లాస్టిక్ నిషేధంతోనే పల్లెల్లో స్వచ్ఛత సాధ్యమని తాసల్దార్ వెంకటరమణ ఎంపీడీవో వాసుదేవ గుప్తా వ్యాఖ్యానించారు. శనివారం వారి ఆధ్వర్యంలో బూజనురు గ్రామంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ప్లాస్టిక్ కాలుష్య నివారణకు కట్టుబడి ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదామంటూ నినాదాలు చేశారు. పరిశుభ్రత, పచ్చదనం పెంపుదల కోసం కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. పల్లెల్లో పారిశుధ్యం మెరుగుపడాలన్నా, పరిశుభ్రత పెరగాలన్నా మనందరితో పాటు ప్రజలు సైతం కలిసి రావాలని వారంతా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములమ్మ, ఈ ఓ ఆర్ డి, మహేదర్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ షబానా, ఆశ వర్కర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నరు.

# రైతులకు అందుబాటులో యూరియా

## ఏవో పవన్ కుమార్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 19:** ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా అందుబాటులో ఉందని అవసరం మేరకే రైతులు యూరియాను వినియోగించుకోవాలని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ వెల్లడించారు. మండలంలోని ఈర్నపాడు కడమ కాలువ రైతు సేవా కేంద్రాలకు చేరిన యూరియాను వ్యవసాయ అధికారి పవన్ పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ మండలంలోని రైతు సేవా కేంద్రాలకు 240 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని అవసరమేరకు మాత్రమే రైతులు యూరియాను వినియోగించుకోవాలని ఏవో కోరారు. 2004 మెట్రిక్ టన్నుల యూరియా 75 మెట్రిక్ టన్నుల డిఏపి రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉన్నదని ఆధార్ పట్టాదారు పాసుబుక్కు తీసుకొని సంబంధిత రైతు సేవా కేంద్రంలో ఎరువులు పొందాలని రైతులకు సూచించారు. ఈనెపాడు రైతు సేవా కేంద్రం నందు ఏవో స్థానిక నాయకులతో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది వసుంధర, విహెచ్ఓ నాగార్జున రెడ్డి, రైతులు చెన్నారెడ్డి,బండి శీను, ప్రతాపరెడ్డి,నాగేంద్ర, పలువురు రైతులు పాల్గొన్నారు.

# స్టేషన్ పరిసరాల్లో స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివస్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 19 :** స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ఎస్ఐ జగన్మోహన్ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నారు. గడ్డి మొక్కలను పిచ్చి మొక్కలను తొలగించుకున్నారు. ప్రతి ఒక్క పౌరుడు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరి చేరవని, ప్లాస్టిక్ వాడని కూడా ప్రజలు తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈర్నపాడు గ్రామంలో ఎస్సై జగన్మోహన్ పర్యటించి ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

## 35 వార్డు కౌన్సిలర్ వెల్లాలి లలితమ్మ.

**ఆదోని పల్లె వెలుగు జూలై 19** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ 35వ వార్డు సచివాలయం పరిధిలో పనిచేయుచున్న ఐదు మంది మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు కూటమి ప్రభుత్వం సరఫరా చేసిన, బూట్లు,కోటు,సాక్సులు,గ్లౌసులు,మాస్కులు, సబ్బులు మొదలైన వస్తువులను కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ మున్సిపల్ కార్మీకులకు అందచేసారు.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యాలపట్ల,వారి సంరక్షణ వారు పనిచేసే సంస్థలను బట్టి కార్మికులకు వివిధ రకాల వస్తువులను కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందచేస్తున్నారని అందులో బాగముగానే మున్సిపాలిటీల్లో మున్సిపల్ (శానిటేషన్) పారిశుద్ధ్య కార్మికులకు పైన తెలిపిన వస్తువులను అందచేయడం జరిగిందని లలితమ్మ తెలిపారు.కూటమి ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకుని ఇస్తున్న వస్తువులను కార్మికులు పనిచేసే సమయములో ఉపయోగించుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను కోరారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, పరుశురాం, సచివాలయం అడ్మిన్ నాగబాబు, సెక్రెటరీలు అపర్ణ, రాజేశ్వరి, హైమవతి, శ్రీనివాసులు, ప్రశాంత్,ఖాజీభీ, హరిప్రసాద్ మొదలైన వారు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం

## జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్



**బండి ఆత్మకూరు మల్లీ వెలుగు జూలై 19:** ప్లాస్టిక్ ను నిర్మూలించి స్వచ్ఛమైన సమాజాన్ని స్థాపించుకుందామని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం బండి ఆత్మకూరులో జరిగిన అవగాహన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజలందరూ సమైక్యంగా సోదర భావంతో కలిసి ప్లాస్టిక్ ను నిర్మించి స్వచ్ఛమైన సమాజాన్ని స్థాపించుకుందామని అన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వెళ్లాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి అనారోగ్యాలు మన దరి చేరవని అన్నారు. బాధ్యత కలిగిన పౌరులందరూ సమాజం నుంచి ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి సమ సమాజం కోసం పాటుపడాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేలా బండి ఆత్మకూరు బస్టాండ్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ఉన్న పరిసరాల్లో ప్రజలకు అవగాహన కలిగే విధంగా ర్యాలీని చేపట్టారు. అనంతరం అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. మండల స్థాయిలో అది ఉన్న అధికారులందరూ బస్టాండ్ ఆవరణలో ఉన్న హోటల్ యజమానులతో ప్లాస్టిక్ వాడకం నిషేధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్, తహసిల్దార్ పద్మావతి, ఇంచార్జ్ ఎంపీడీవో రామకృష్ణవేణి, పశువైద్యాధికారి అనూష, మండల సర్వేర్ షాహిన్ పర్వీన్ సీనియర్ అసిస్టెంట్ నరసింహులు సర్పంచ్ సంధ్య, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, టిడిపి నాయకులు నందిపాటి నరసింహారెడ్డి, జాకీర్ ఖాన్, వీఆర్వోలు నాగేశ్వరయ్య, మౌలాలి, అబ్దుల్ కలాం ఈశ్వర్, వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి అక్బర్, అంగన్వాడీ వర్కర్లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం...డాక్టర్ బాబు..

**రుద్రవరం. పల్లె వెలుగు :** మండలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించామని డాక్టర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం సందర్భంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సెయింట్ థామస్ మార్తోమా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి నిషేధించిన ప్లాస్టిక్ నిర్మూలనపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి మొక్కలను నాటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్ఇఓ నాగప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ భూలక్ష్మి, భాష, ఆశ వర్కర్లు, మార్తోమా స్కూల్ ప్రిన్సిపాల్ డేవిడ్ జార్జ్ వర్గీస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం





## ఆదోని మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు.

**ఆదోని పల్లె వెలుగు జూలై 19** ఆదోని పట్టణంలో 21 వార్డ్, శివ శంకర్ నగర్, మాత్మ గాంధీ నగర్ లో నిర్వహించిన"సుపరిపాలనలో తొలి అడుగు ఇంటికి టీడీపీ"కార్యక్రమంలో నియోజకవర్గ ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు, పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయం తెలుసుకొని,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ఈరోజుకి ఆదోని నియోజవర్గంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం 50,000 ఇండ్లు పూర్తి చేసుకున్న, మరియు జిల్లాలో నెంబర్ అనగా నిలిచినందున చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు ప్రతి వార్డులో ప్రతి గ్రామంలో నాయకులు ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే ఆన్లైన్ లో నమోదు చేసి ఆ సమస్యలు పరిస్కారం దిశగా మార్గం చూపుతున్న నాయకులకు కార్యకర్తలు ప్రతి రోజు నాలుగు గంటలకు సమయం ప్రజా సమస్యల కొరకు కేటాయించి ముందుకి తీసుకుపోయిన నాయకులకు కార్యకర్తలకు, ధన్యవాదములు తెలియజేస్తున్నాను. అని తెలియజేశారు మరియు ఆదోని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, కురువ కోపరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జి శంకర్, గుడిసె శ్రీరాములు, రంగన్న, నీలకంటప్ప, రంగస్వామి నాయుడు, రామస్వామి,తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, అంజి, అయ్యన్న, షణ్ముఖ, సుబ్బు, వెంకన్న, శ్రీనివాస్ ఆచారి, మల్లికార్జున, శ్రీనివాస్ చౌదరి, బాబు నాయుడు, చాంద్ భాషా, సీనా, నాగరాజు, పాల్గొనడం జరిగింది.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి



**ప్రొద్దుటూరు జూలై 19 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపు మేరకు స్థానిక 20వవార్డు కోటవీధి నందు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని, ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని కోరిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి సూపర్ సిక్స్ పథకాల అమలుపై హర్షం వ్యక్తం చేసిన మహిళలు కార్యక్రమంలో బూత్ ఇంచార్జులు నారే ప్రతాప్ రెడ్డి, ఆర్.వి.చలపతి,తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేస్తుంది..ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న బాధితురాలకి తన సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును ఎంపీ బస్తిపాటి నాగరాజు అందజేశారు... దేవనకొండ మండలం పుల్లపురం గ్రామానికి చెందిన డి.వెంకటేశ్వరమ్మ కు సీఎంఆర్ఎఫ్ కింద వచ్చిన రూ.1,05,823 విలువ గల చెక్కును పంచలింగాల గ్రామంలోని తన నివాసంలో ఎంపీ బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు ..ఈ సందర్భంగా వారు సీఎంఆర్ఎఫ్ కింద డబ్బులు రావడానికి కృషి చేసిన ఎంపీ నాగరాజుకి కృతజ్ఞతలు తెలిపారు...అనంతరం ఎంపీ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేస్తుందన్నారు...

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.. నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి..



సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో పర్యటించారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాలలో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేక పోతున్నారని తెలిపారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ నెంబర్లు చెప్పాలంటే చెప్పవద్దని తెలిపారు. తక్కువ ధరలకు వస్తువులను ఆన్లైన్లో పెట్టి కొనుగోలు చేయాలని మోసం చేస్తున్నారని వాటిపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కలిగించారు.ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ఉంటే తలకు ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు వలన మరణించే వారిలో ఎక్కువగా తలకు గాయాలై మరణించడం జరుగుతుందని, దానిని నివారించాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. గంజాయి ,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి భారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ వద్దు... గోనె సంచి ముద్దు!



**పోరుమామిళ్ల, జూలై 19 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" కార్యక్రమం కడప జిల్లా పోరుమామిళ్ల మండలం ఎస్. వెంకటరామపురం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా "ప్లాస్టిక్ వద్దు – గోనె సందువే ముద్దు" అనే నినాదంతో గ్రామ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సమన్వయంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు ఎం.వి. సీతారామయ్య గారు నేతృత్వం వహించగా, గ్రామ సచివాలయ సిబ్బందిలో నప్పుటూరి ప్రసాద్, సాస్, గాస్, రవి, తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో సజీవంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల నుండి ప్రజలు తమను తాము రక్షించుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞను గ్రామ ప్రజలు, విద్యార్థులు ఒకటిగా చేయడం విశేషం.

# పరిసరాల పరిశుభ్రత మన ఆరోగ్యానికి భద్రత డాక్టర్ నేగల ఉసేని




**దొర్నిపాడు జూలై 19 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడుమండలంలోని డబ్ల్యూ కొత్తపల్లి గ్రామంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హుసేని నేగల ఆధ్వర్యంలో స్వచ్ఛంద, స్వర్ణాంధ్ర ఆరోగ్య ఆంధ్ర, కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యానికి భద్రత అని ఆయన అన్నారు, స్వచ్ఛ వైద్యశాల ఆరోగ్యానికి మైత్రిగా ఉండాల నే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతినెల మూడవ శనివారం లో నిర్వహిస్తున్నామన్నారు, స్వర్ణాంధ్ర స్వచ్ఛంద ,కార్యక్రమంలో భాగంగా వైద్యశాల ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలను తొలగించి మొక్కలను నాటామని అన్నారు ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి నల్లమల బాబయ్య, పర్యవేక్షణ అధికారి భాగ్యమ్మ ,సీనియర్ సహాయకులుకన్నయ్య స్టాఫ్ నర్స్ జ్యోతి, రాణి, మద్దిలేటమ్మ ,ల్యాబ్ టెక్నీషియన్, సిరాజ్ ,ఫార్మసిస్ట్ సుదర్శనం, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు సహకరించాలి



**పోరుమామిళ్ల జూలై 19 పల్లె వెలుగు** : పంచాయతీ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్ సి ఓబులేష్ పేర్కొన్నారు. శనివారం పంచాయతీలోని ట్రేడ్ లైసెన్స్ దారులకు స్వచ్ఛత విషయమై నోటీసులు జారీ చేశారు. ప్రతి ఒక్కరు తమ దుకాణాల పరిధిలో వచ్చే చెత్త అట్టపెట్టెలు ఇతర వ్యర్థాలను పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అందించాలని వారు సూచించారు. పంచాయతీ పరిధిలోని వ్యాపారులందరూ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను చెల్లించి తమ లైసెన్సులను రెన్యువల్ చేయించుకోవాలని కోరారు. రెన్యువల్ చేయించుకొని వారిపై పంచాయతీరాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. వరికుంట్ల బస్టాండ్ నుంచి మసీదు వరకు ఉన్న దుకాణదారులకు పంచాయతీరాజ్ సిబ్బందితో కలిసి వారి నోటీసులు అందజేసి పారిశుద్ధ్య విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాధాకృష్ణ, వెంకటరామిరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అంతకుమునుపు స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల పంచాయతీలోని నాలుగు సచివాలయాల ప్రతి సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.

# మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డికి సన్మానం.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట వద్ద మౌలాలి స్వామి జార్తుల వేడుకలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం మౌలాలి స్వామి కమిటీ సభ్యులు మహానంది పోలీస్ స్టేషన్ కు చేరుకొని, ఎస్సైని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ముస్లింల వక్త బోర్డు ఆస్తుల పరిరక్షణ ధ్యేయంగా ఇన్సాబ్

**పోరుమామిళ్ల జూలై 19 పల్లె వెలుగు** ముస్లిం సోదరుల పై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సవతి ప్రేమ చూపించడం సరైన పద్ధతి కాదు సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ ప్రభుత్వాలపై మండి పడ్డారు ఈ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని ఇన్సాబ్ ఆఫీస్ ఆవరణంలో ఫిరోజ్ అధ్యక్షతన శనివారం 4,30 నిమిషాలకు సమావేశం జరిగినది అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడంతో కులాలకు, మతాలకు, ప్రాంతాలకు చిచ్చు పెట్టడం ముస్లింలను ఇబ్బంది పెట్టి సవతి ప్రేమ వల్లే చూపిస్తున్నారని వారన్నారు అలాగే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వత్తు బోర్డు ఆస్తులపై కాజేసీ ముస్లింలకు ఆదాయాన్ని చేకూరుస్తున్న ఆస్తులు గనుక వాటిని ఏదో విధంగా లేకుండా చేయాలన్న తీరు మార్చుకోవాలని వారన్నారు, దుల్హన్ పథకాన్ని అమలులో చేయడంలో చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వం ఎవరికి ముస్లిం సోదరులు ఆదుకోవాలని అన్నారు . అలాగే పట్టణంలో ఒక ఒక ఇంటిలో రెండు మూడు కుటుంబాలు జీవనాలు సాగిస్తున్నాయి వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది, ఎస్సీ ఎస్టీ బీసీల వలే ముస్లిమ్స్ కూడా 300 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇవ్వాలని వారు కోరారు ఎలాంటి షూరిటీ లేకుండా బ్యాంకు నుండి ప్రతి వ్యాపారస్తునికి రెండు లక్షల వరకు రుణాలు అందించి వారు చేస్తున్న పని ప్రోత్సాహానికి ఆర్థికంగా సహాయం అందించాలని వారు కోరారు .కార్యక్రమంలో ఇన్ సబ్ జిల్లా నాయకులు ఇస్మాయిల్, మండల నాయకులు ఫిరోజ్, సఫా, చాంద్ భాషా, వీరవల్లి, రఫీ, హుస్సేన్, ఫారుక్, అబ్దుల్లా, మహబూబ్ బాషా, మౌలాలి, మధు, వీరయ్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు



# విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి.

## ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

**ఆదోని పల్లె వెలుగు జూలై 19** ఆదోని పట్టణం నుండి ఎర్రకోట ఇంజనీరింగ్ కళాశాల వరకు ప్రత్యేక విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని ఈరోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రఫీ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదోని పట్టణం నుండి దాదాపుగా150 నుంచి 200 మంది విద్యార్థులు కళాశాలకి వెళ్తున్నారు కానీ విద్యార్థులకు సరైన రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా స్పందించి విద్యార్థులకు విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.



# లక్నోలో నాలుగేళ్ల బాలికపై 'డిజిటల్ అత్యాచారం'!

ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో నాలుగేళ్ల బాలికపై జరిగిన లైంగిక వేధింపు ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనను 'డిజిటల్ అత్యాచారం'గా పరిగణిస్తున్నారు. జులై 14న జరిగిన ఈ దారుణ ఘటనలో స్కూల్ వ్యాన్ డ్రైవర్ మొహమ్మద్ ఆరిఫ్ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ ఘటన ఇందిరానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధిత బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఆరిఫ్పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), లైంగిక వేధింపుల నుంచి బాలల రక్షణ చట్టం (పోక్సో).

# ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి.

## సిఐ దస్తగిరి బాబు
## ఎస్సై చిన్న పీరయ్య యాదవ్




**శిరివెళ్ళ : పల్లె వెలుగు**–హెల్మెట్ ధరించడం రోడ్డు భద్రత నియమాలు పాటించడం వాహనదారులు శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు,ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గోవింద పల్లె గ్రామ పరిధిలో జాతీయ రహదారి పై రోడ్డు నియమాల గురించి. టూ వీలర్ అవగాహన కల్పించారు. వాహనం నడిపే సమయంలో నిర్లక్ష్యం, మద్యం తాగడం అజాగ్రత్త తదితర మానవ తప్పిదాల వల్ల అధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు రహదారి నియమాల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం అన్నారు.ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, పెద్ద వాహనాలు నడిచేటప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరి అని మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదనే లక్ష్యంతో అవగాహన కల్పిస్తున్నామని సిఐ దస్తగిరి ఎస్ఐ చిన్న పీరయ్య అన్నారు.

# ట్రేడ్' బకాయిలను చెల్లించకపోతే దుకాణం సీజ్'

## నగరపాలక పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు
## ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్






**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో ఉన్న వాణిజ్య సముదాయాల దుకాణదారులు తమ ట్రేడ్ లైసెన్స్ బకాయిలను తక్షణమే చెల్లించకపోతే దుకాణాలను సీజ్ చేస్తామని నగరపాలక పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు హెచ్చరించారు. శనివారం ఆయన ఖడక్‌పుర, అంబేద్కర్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో ట్రేడ్ లైసెన్స్ మొండి బకాయిల దుకాణదారులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరపాలక సంస్థకు పన్నులే కీలకమని, వాటిని దుకాణదారులు సకాలంలో చెల్లించి, నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. గత నాలుగు రోజులుగా నగర వ్యాప్తంగా ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని, ప్రతి సచివాలయ పరిధిలో ప్రత్యేక బృందాలతో బకాయిలను వసూలు చేస్తున్నట్లు నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో తనిఖీదారులు జిలానీ, మునిస్వామి, హుస్సేన్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ గురించి రైతులకు అవగాహన సదస్సు.





**శిరివెళ్ళ: పల్లె వెలుగు** – మండల పరిధిలోని గుండంపాడు గ్రామంలో ఈనెల18వ తేదీన శనివారం ఉద్యాన శాఖ మరియు తుమ్మల ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మెగా డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కొత్తగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ గురించి రైతులకి అవగాహన మరియు ఆయిల్ పామ్ యొక్క సబ్సిడీ వివరాలు రైతులకి పూర్తిగా వివరించారు,అదేవిధంగా ఆయిలపామ్ సాగు గురించి అంతర పంటలు, దిగుబడి, మార్కెట్ గురించి మరియు డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడి ల గురించి జిల్లా ఉద్యాన అధికారి యు. నాగరాజు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు , నంద్యాల ఉద్యాన అధికారి బి. హరేంద్ర గారు వారితోపాటు తుమ్మల ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ కంపెనీ డివిజనల్ మేనేజర్ బి. నాగ మద్దిలేటి ,తుమ్మల ఫీల్డ్ ఆఫీసర్ దస్తగిరి,మహేంద్ర డ్రిప్ కంపెనీ ప్రతినిధులు గ్రామ సర్పంచ్, రైతులు. రేవనూరు రామాంజిరెడ్డి. మరియు గుండంపాడు గ్రామ ఉద్యాన సహాయకురాలు సుధ పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 19** ఎమ్మిగనూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల తహశీల్దార్లు మరియు సంబంధిత శాఖల అధికారులతో ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో "సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమం ద్వారా తెలుసుకున్న ప్రజాసమస్యలను ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గోనెగండ్ల మండలంలోని మాగానిలో ఉన్న జాయింట్ ఎలియెన్స్, చుక్కల భూములు ఊడి పోవడం వల్ల రైతులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని వివరించారు. ఈ అంశాన్ని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించి సమగ్ర విచారణ జరిపి తగిన పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇతర రెవెన్యూ సమస్యలపై కూడా సమగ్ర దృష్టితో పరిశీలించి, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శేష ఫణి, శ్రీనివాసులు, రాజేశ్వరి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నీటి కుంటలు తలపిస్తున్న సిసి రోడ్డు

## నాటు వేసి నిరసన తెలుపకముందే
## స్పందించండి : కాంగ్రెస్



**శిరివెళ్ళ : పల్లె వెలుగు** – మేజర్ గ్రామపంచాయతీలో పోలీస్ స్టేషన్ కి కూతవేటు దూరంలో ప్రధాన రహదారి నీటి కుంట ను తలపిస్తున్నదని నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సలీం ఖాన్ పేర్కొన్నారు. నీటి కుంటలు తలపించే రహదారిపై వరి నాటు వేసి నిరసన తెలుపకముందే గ్రామపంచాయతీ పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బి ఎంపీడీవో ఇతర ప్రజాప్రతినిధులు స్పందించి నీటి నిలకడ లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రధాన రహదారిపై వర్షపు నీరు డ్రైనేజీ నీరు ఏకమై పొంగి పొర్లుతూ ఉంటాను తలపిస్తూ ఉన్నప్పటికీ అందించే నాయకుడు గానీ అధికారులు గానీ లేరని కాంగ్రెస్ పార్టీ నేత ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్ సైకిళ్ళు ఆటోలు బస్సులు వెళ్లిన ప్రతిసారి పాదాచార్యులు ప్రజలు అటువైపు వెళ్లాలంటే ఎక్కడ బురద అంటుకుంటుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సలీం ఖాన్ తెలియజేశారు. ప్రధాన రహదారిపై నీరు నిలిచి నీటి కుంట ను తలపిస్తూ ఉంటే చిన్నపాటి పరిష్కారం చూపి సమీపంలోని డ్రైనేజీ కాలువల్లో వెళ్లే విధంగా చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నదని కాంగ్రెస్ పార్టీ నేత విమర్శించారు. శిరివెళ్ళ మండల కేంద్రము అతిపెద్ద మేజర్ పంచాయతీలో చిన్నపాటి సమస్యను కూడా పరిష్కరించలేకపోవడం పట్ల నాయకులు అధికారుల వైఫల్యం అని అన్నారు. సమస్యను అతి త్వరగా పరిష్కరించాలని గ్రామపంచాయతీ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నామని లేదంటే కాంగ్రెస్ పార్టీ నీటి కుంటలు తలపించే రోడ్డుపై నాటు వేసే నిరసన కార్యక్రమం చేపడతామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరియు శిరివెళ్ళ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పటాన్ సలీం హెచ్చరించారు.

# భాష్యం స్కూల్లో అంతర్జాతీయ చెస్ దినోత్సవ వేడుకలు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 19** ఎమ్మిగనూరు పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సీఈఓ అనీల్ కుమార్ ఆదేశాల మేరకు భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు చెస్ పోటీలను నిర్వహించి ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడుతూ అంతర్జాతీయ చదరంగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 20న జరుపుకుంటారని చెప్పారు. చదరంగం ఆడటం వలన ఏకాగ్రత, చురకైన మెదడు, అద్భుతమైన వ్యూహాలు అంకితభావం , ఎత్తుకు పై ఎత్తు వేయడం తెలిసి ఉండాలన్నారు.చెస్ ఆటలోని మెలకువలను గురించి తెలియజేయడం జరిగింది. అలాగే భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చిన్న పిల్లతో రైన్ దినోత్సవాన్ని జరుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ని పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ని రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ని గజమాలతో సన్మానించిన

# పట్టణ మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 19** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ని,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ని మరియు రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ ని నూతనంగా ఎన్నికైన ఎమ్మిగనూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు భారీ గజమాలతో సన్మానించి, కేక్ కట్ చేసి, ధన్యవాదాలు తెలియజేసిన పట్టణ మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ , రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ సహకారంతో ఈ పదవి దక్కిందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మహిళలను ఐక్యతగా కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాళ్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మోటార్ సైకిల్ ను ఢీకొన్న కారు.

## ఒకరికి తీవ్ర గాయాలు. కేసు నమోదు.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మండలంలోని నరసాపురం సమీపంలో కారు మోటార్ సైకిల్ ఢీకొనగా ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. శనివారం ఎస్సై మహమ్మద్ రఫీ వివరాల మేరకు ఈనెల 17 వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో హరినగరం గ్రామానికి చెందిన చేవూరి వీర నాగయ్య తన బైక్ పై నరసాపురం కి వెళుతుండగా గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన భీమవరపు వెంకటేశ్వరరావు తన %ూా 39 ఔణ% 2772 ఇన్నోవా కారులో అహెూబిలం వెళ్తూ ఢీకొట్టగా వీర నాగయ్య కు రక్త గాయాలు అయ్యాయి. దీంతో అతన్ని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు అన్నారు. బాధితుడు వీర నాగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# నీలాపురం 10 వ బూత్ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

### ప్రజలు మెచ్చేలా కూటమి పాలన
### రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన
### - 10 వ బూత్ కన్వీనర్ మాజీ ఎంపీటీసీ గోరంట్ల నర్సింహులు



**దువ్వూరు జులై 19 పల్లె వెలుగు** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని నీలాపురం గ్రామం 10 వ బూత్ నందు బూత్ కన్వీనర్ మాజీ ఎంపీటీసీ గోరంట్ల నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వంలో చేపట్టిన పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ లు మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు మద్దిలేటి, పిల్లి వెంకటేష్,సుందర్ రావు, మరియు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ జి టి ఆర్ ఎం జూనియర్ కళాశాలలో పుస్తకాల పంపిణీ:

### కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు:



**శిరివెళ్ళ: పల్లె వెలుగు** – మండల పరిధిలోని గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాల ఎర్రగుంట్ల నందు విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో పంపిన టెక్స్ట్ బుక్కులు, నోటు పుస్తకాలు మరియు రికార్డ్ పుస్తకాలను ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులందరికీ పంపిణీ చేయడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు ఏఅందరూ పాల్గొన్నారు.

# శాకంబరీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్య కా పరమేశ్వరి అమ్మవారు.

### అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వెంకట.కిరణ్ కుమార్ :



**శిరివెళ్ళ: పల్లె వెలుగు**– మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శాఖంబరి దేవి అవతారంలో శోభాయమానంగా భక్తులకు దర్శనం ఇచ్చారు.భువనగిరి సుధీర్ వంకదార సునీల్, కిరణ్ కుమార్ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు దూప దీప నైవేద్యములు సమర్పించారు వేద పండితుల మంత్రోచ్చర ణల మధ్య అమ్మవారికి విశేష అభిషేకం, ప్రత్యేక పూజలు, అలంకరణ, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించంగా శాకంబరీ దేవి రూపంలో విశేషంగా అలంకరించారు. వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకంబరీ దేవి రూపంలో అమ్మవారుశోభాయ మానంగా భక్తులను దర్శనమిచ్చారు. శిరివెళ్ళ లోనే కాకుండా ఇతర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విశేష పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తుంది





## రేషన్ కార్డు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి జూలై 19 పల్లె వెలుగు ప్రతినిధి** : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం గోరి కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం సంవత్సరం కాలంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు, కార్డుల్లో నూతన పేర్లు జత చేయడం చేపట్టినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 5967 నూతన రేషన్ కార్డులు, 10349 అదనపు కుటుంబ సభ్యులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్డులు మంజూరుతో 33,017 మంది సభ్యులు లబ్ది పొందుతున్నారని, అదనంగా 200 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులు జారీ, కుటుంబ సభ్యులు నమోదు చేయు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఇంకనూ అర్హులై ఉండి రేషన్ కార్డు లేని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డులు జారీ చేయడం ప్రతి పేద కుటుంబానికి ఎంతో అవసరమని వీటి ద్వారా వివిధ రకాలైన ధ్రువీకరణ పత్రాలు జారీ, ఉచిత వైద్య సేవలకు ఉపయోగ పడుతుందని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ**

జిల్లాలో 8993 నూతన రేషన్ కార్డులు, 14949 మంది అదనపు కుటుంబ సభ్యులు నమోదు జరిగిందని తెలిపారు. ఇట్టి మంజూరు ద్వారా 48,524 మంది సభ్యులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇందుకు గాను మొత్తం 300 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులోని ప్రతి సభ్యునికి 6 కిలోలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హత మేరకు కార్డులు మంజూరు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసిన వారందరికీ సమగ్ర విచారణ అనంతరం రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డులు ప్రజలకు చాలా ఉపయోగకరమని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపిడిఓ రాం ప్రసాద రావు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణకు పాటుపడాలి..

## - భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్



**భూపాలపల్లి జూలై 19 పల్లె వెలుగు ప్రతినిధి**: మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం సీఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తిలు పోలీస్ సిబ్బందితో కలిసి వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ మొక్కలతోనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణకు పాటుపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాసేవకై పరితపిస్తున్న సామాజిక విద్యావేత్త మోరే రవీందర్ రెడ్డి

## -అవకాశం వస్తే ప్రజల ఆశీస్సులతో మొగుళ్ళపల్లి జడ్పిటిసిగా బరిలోకి
## -మొగుళ్ళపల్లి మండల అభివృద్ధికై నిరంతర ఆరాటం
## -ప్రధాని నరేంద్రుడి ఆశయ సాధనకై విశేష కృషి

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జూలై 19** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త మోరే రవీందర్ రెడ్డి అవకాశం వస్తే ప్రజల ఆశీస్సులతో..బిజెపి పార్టీ పెద్దల దీవెనలతో మొగుళ్ళపల్లి జడ్పిటిసి గా బరిలోకి దిగనున్నట్లు బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తన మనోగతాన్ని వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మోరే ప్రమీల-రాంరెడ్డి దంపతులకు జన్మించిన మోరే రవీందర్ రెడ్డి బిఏ బీఈడీ వరకు విద్యనభ్యసించాడు. చిన్నప్పటి నుంచే జాతీయ భావాలను అలవర్చుకుని విద్యార్థి దశలోనే ఏబీవీపీ పట్ల ఆకర్షితుడై జ్ఞానం..శీలం..ఏకత..అనే భావాలతో దేశ సమైక్యత కోసం పని చేసేవాడు. 2000 సంవత్సరంలో ఏబీవీపీ మండల కన్వీనర్ గా నియమితులయ్యాడు. విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న క్రమంలో ఆయన సేవలను గుర్తించిన ఏబీవీపీ అధిష్టానం ఆయనకు పదోన్నతి కల్పించి 2005లో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గా నియమించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ మండల ప్రముఖ్ గా మరియు ధర్మ జాగరణ సమితి ఖండ ప్రముఖ్ గా పనిచేస్తూ..హిందువులను జాగృతం చేయడంలో ఆయన పాత్ర కీలకం. తన గురువర్యులు మాజీ ఎంపీ కీర్తిశేషులు చందుపట్ల జంగారెడ్డి పిలుపు మేరకు 2008లో బిజెపి పార్టీలో సభ్యత్వం పొంది బీజేవైఎం పరకాల నియోజకవర్గ ప్రచార కార్యదర్శిగా, 2012లో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా, 2013లో బీజేవైఎం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, 2016లో బిజెపి మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడిగా నియమితులై పార్టీ సేవలో నిమగ్నమయ్యారు. కాగా మోరే రవీందర్ రెడ్డి పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు భాజపా శ్రేణులను గెలిపించడమే లక్ష్యంగా పనిచేశారు. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం పిలుపు మేరకు 2012లో జరిగిన పరకాల ఉప ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి పెసరు విజయ్ చందర్ రెడ్డి గెలుపు కోసం నియోజకవర్గంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామ ఇన్చార్జిగా పనిచేసి..ఆయన గెలుపు కోసం కమలదండుతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం 8,9 వార్డులలో ఇన్చార్జిగా పనిచేసి వారి గెలుపు కోసం పనిచేశారు. అనంతరం హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్ గెలుపు కోసం కష్టపడి పనిచేసి ఆయన గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించడం..నాగంపేట గ్రామ ఇన్చార్జిగా పనిచేసి కమలదలాన్ని ముందుకు తీసుకెళ్లడం రవీందర్ రెడ్డి పనితనానికి నిదర్శనం. అదేవిధంగా మునుగోడు ఉప ఎన్నికల్లో భాజపా బలపరిచిన అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఆయనకు ఇన్చార్జిగా ఇచ్చిన ఇదిగూడ గ్రామంలో కష్టపడి పనిచేశారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో సైతం రఘునందన్ రావు గెలుపులో భాగంగా కష్టపడి పని చేశారు. వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 23వ డివిజన్ ఇన్చార్జిగా పనిచేసి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన ఆడేపు స్వప్న-సదానందంను గెలిపించడంలో ఆయన చేసిన విశేష కృషి ఎనలేనిది. ఈ తరుణంలో మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడుగా కొనసాగుతున్న సమయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 2 ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించుకున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా



గెలిచిన ఎంపీటీసీని బిజెపిలోకి ఆహ్వానించడం, మండల కేంద్రంలో సర్పంచ్ గా బిజెపి అభ్యర్థిని గెలిపించుకుని అధికార, ప్రతిపక్ష పార్టీలకు దీటుగా బిజెపిని బలోపేతం చేస్తున్న మోరే రవీందర్ రెడ్డి ప్రస్తుతం బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ గా 2019 నుండి 2025 వరకు రెండుసార్లు నియమితులవ్వడం ఆయన పార్టీకి చేస్తున్న సేవలకు నిదర్శనం. ప్రస్తుతం ఆయన సేవాగుణం..దైవ గుణాన్ని యువకులు, ప్రజలు ప్రేరణగా తీసుకుని ఆయనను ప్రజా ప్రతినిధిగా చూడాలనుకుంటున్నారు. ఆయన పర్లపల్లి, మొగుళ్లపల్లిలో స్థాపించిన విద్యాలయాలలో ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసించి పేరు ప్రఖ్యాతులు గడించడం గమనార్హం. ఆయన పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఎంతోమంది డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, టీచర్లుగా, పోలీస్ అధికారులుగా, రెవెన్యూ ఉద్యోగులుగా, పంచాయతీ రాజ్ అధికారులుగా స్థిరపడడం ఆయన చేసిన సేవలకు నిదర్శనం.

# మంత్రుల పర్యటన విజయవంతం చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి :ఎమ్మెల్యే జిఎస్ఆర్



**భూపాలపల్లి జూలై 19 పల్లె వెలుగు ప్రతినిధి:** ఈ నెల 21వ తేదీ సోమవారం రాష్ట్ర మంత్రుల పర్యటన సందర్భంగా జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గోరి కొత్తపల్లిలో కొత్తగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం, గణపురంలో పోలీస్ సర్కిల్ కార్యాలయం, చెల్పూర్ బస్ స్టాండ్, గ్రంథాలయ భవనం, టాస్క్ ఆధ్వర్యంలో యూత్ శిక్షణా కేంద్రం ప్రారంభోత్సవాలు జరగనున్నాయని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే, లబ్ధిదారులకు ఇందిరమ్మ రెండు పడకగదుల ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రుల పర్యటన విజయవంతం చేయడానికి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాకారం.





## గుడిసెలు లేని గృహాలే లక్ష్యం.
## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్
## అర్హులను ఎంపిక చేసిన ఎమ్మెల్యే కి లబ్ధిదారుల కృతజ్ఞతలు

**భూపాలపల్లి జూలై 19 పల్లె వెలుగు ప్రతినిధి:** పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సహకారం అవుతుంది అని, ఇల్లు లేని ప్రతి నిరుపేద కు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి గుడిసెలు లేని గృహాలను నిర్మించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కృషి చేస్తున్నారు అని టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. మండలంలోని రామకృష్ణాపూర్ (వి). పెద్దంపల్లి. రామకృష్ణాపూర్ (టి). గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ గృహాలకు శనివారం ఆయన ఆయా గ్రామ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ..గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ గృహాలు నిర్మించిందని, పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఆశ చూపి ప్రజలను మోసం చేయగా నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల గృహ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తూ. అన్ని గ్రామాలకు దళారుల బెడద లేకుండా ఎలాంటి లంచాలకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని దీంతో నిరుపేదల సొంతంటి కల నేడు సహకారం కాబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇది మొదటి దశ మాత్రమేనని, మరిన్ని దశలలో అన్ని గ్రామాలలోని పేదలకు ఇండ్లు కచ్చితంగా ఈ ప్రభుత్వం మంజూరు చేసి రాష్ట్రంలో గుడిసె లేని గృహాలను చూడడమే లక్ష్యంగా పనిచేస్తుంది అన్నారు. ఈ సందర్భంగా ఇంద్రమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ, రూపాయి ఖర్చు లేకుండా మా ఇంటి లేని బాధలను అర్థం చేసుకొని నిజమైన అర్హులను ఎంపిక చేసి మా సొంత ఇంటి కల సహకారం చేస్తున్నందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి. కాంగ్రెస్ ప్రభుత్వానికి, లబ్ధిదారుల ఎంపికలో నిత్యం అర్హులైన ఎంపిక చేయాలని గ్రామాలలో పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్ కి, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్ మండల నాయకులు కోరే చందు రాజయ్య. అడగాని రామారావు. కట్ల సదయ్య. దాసరి కుమార్, సతీష్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు కౌడగని నవీన్. ఎడ్ల రమేష్. గోనే శీను. అల్లం ఓదెలు. వాసాల రవి, బూడిద సరోత్తం, కోడారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలపై అవగాహన కలిగి ఉండాలి అధికారి మల్లీశ్వరి

**భూపాలపల్లి జూలై 19 పల్లె వెలుగు ప్రతినిధి**: విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా, స్త్రీ, శిశు వయోవృద్ధుల సంక్షేమ అధికారి మల్లీశ్వరి తెలిపారు. మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఆదేశాల మేరకు శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ పథకాల మీద విద్యార్థులకు వన్ డే వర్క్ షాప్ ఫ్లాగ్స్ షిఫ్ స్కీమ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి జిల్లా డి డబ్ల్యూ ఓ మల్లేశ్వరి హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలపై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని మరియు వారికి ఉపాధి అవకాశాలతో పాటు జీవనోపాధికి ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. సిడిపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలపై విద్యార్థులకు సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా మేరా యువ భారత్ సూపరింటెండెంట్ దేవి లాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకుంటే నేటి యువతకు ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని తెలిపారు. వరంగల్ జిల్లా నేషనల్ యూత్ అవార్డు మండల పరిషత్ రాములు విద్యార్థిని విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన సదస్సు ద్వారా ముద్ర యోజన పీఎంఈజీపి మరియు ఉపాధి హామీ సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలపై వివరిస్తూ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిఎం ఇండస్ట్రీస్ ఆఫీసు నుండి వచ్చిన అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటే విద్యార్థిని విద్యార్థులు ఉపాధి బాటలో నడుస్తారని తెలియచేశారు. భూపాలపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏ రమణ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామచంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయం సాధిస్తాం: మహేశ్ కుమార్ గౌడ్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ గత నెలలో మృతి చెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక రానుంది. ఈ ఉప ఎన్నికలో గెలుపుపై అన్ని పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

తాజాగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని అన్నారు. అంతకుముందు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీ గౌడ్, సంజయ్ గౌడ్ పార్టీలో చేరగా, వారికి మహేశ్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# రేపు కల్వకుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ



**కల్వకుర్తి జులై 19 పల్లవి దినపత్రిక:** కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్లో రేపు ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా నూతన రేషన్ కార్డులు అదేవిధంగా స్వయం సహాయక సంఘాలకు చెక్కులు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సిమ్ముల శ్రీకాంత్ రెడ్డి తెలిపారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి హాజరవుతారని చెప్పారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు

# అన్యమతస్తులపై టీటీడీ వేటు... బండి సంజయ్ స్పందన

అన్యమతాలకు చెందిన నలుగురు ఉద్యోగులను టీటీడీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. టీటీడీలో పనిచేస్తూ క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్నట్టు విజిలెన్స్ విభాగం ఇచ్చిన నివేదక ఆధారంగా సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్లపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఎక్స్ వేదికగా బండి సంజయ్ స్పందిస్తూ... తమ డిమాండ్ మేరకు అన్యమతాలకు చెందిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని... ఇప్పటికీ తిరుమలలో హిందువులు కానివారు వందల మంది పనిచేస్తున్నారని అన్నారు. హిందువులు పవిత్రంగా భావించే అలాంటి స్థలంలో ఇతర మతస్తులకు స్థానం లేదని చెప్పారు. మిగిలిన అన్యమత ఉద్యోగులను కూడా వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

# దశదినకర్మలకు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

## తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్..



**ములుగు జిలా ప్రతినిధి జూలై 19 (పల్లె వెలుగు న్యూస్)** శనివారం రోజునా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి %ం% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ పెద్దలు పైడాకుల అశోకన్న గారి సూచనల మేరకు, సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని అంజయ్య గౌడ్ గారు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో స్వర్గస్తులవ్వగా వారి నివాసం వద్దకు వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి ఆయన దశదినకర్మలకుగాను 10,500 వేల రూపాయలను ఆర్థిక సాయం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుంది అని భరోసానిచ్చి హామీ ఇచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో. మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెమ్ లచ్చు పటేల్, మాజీ సర్పంచ్ ఈర్ప సునీల్, పాకీ సాంబయ్య, భూషణ రవి, యానాలా సిద్దిరెడ్డి, అనుమండ్ల రాజిరెడ్డి, కళ్ళేబోయిన భద్రయ్య, రంగబోయిన జగ్గం, కుర్రి పోషలు, కట్ల ఓదెలు, పిట్టల సారయ్య, ఏలేటి జైపాల్ రెడ్డి, పీరీల వెంకన్న, కల్తీ రమేష్, చారి, బంగారి రమేష్, మోకాళ్ళ వెంకటేష్, బంగారి శ్రీధర్, ఈర్ప జగన్, తదితరులు

# రేవంత్ రెడ్డి గారు ఈ రాజకీయ విమర్శలు చేయడం కోసమేనా మీరు జటప్రోలు వచ్చింది..??

**ఈ మాత్రం దానికి నియోజకవర్గానికి రావడం దేనికి గాంధీభవన్ నుంచి మీరు తెలంగాణ భవన్ నుంచి వారు తిట్టుకోవచ్చు కదా..?**

**రేవంత్ రెడ్డి గారి జటప్రోలు సభ పూర్తిగా ఎన్నికల సభగా మార్చి కొల్లాపూర్ అభివృద్ధిని మరిచి కేవలం రాజకీయ విమర్శలకే ప్రాధాన్యం ఇవ్వడం చూసి అసహ్యించుకున్న కొల్లాపూర్ ప్రజానీకం!!.**

**కొల్లాపూర్ ప్రజలను మోసగించడంలో కాంగ్రెస్,దొందూ దొందేనని మరోసారి నిరూపణ..**

**బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు ధ్వజం**

**కొల్లాపూర్ జూలై 19 పల్లె వెలుగు దినపత్రిక** కొల్లాపూర్ ప్రజల పరిస్థితి పెన్నంలో నుంచి పొయ్యిలో పడట్టుగా తయారయ్యిందని అది నిన్నటి సభతో స్పష్టం అయ్యిందని ఎద్దేవా చేశారు బీజేపీ నేత ఎల్లేని సుధాకర్ రావు..

ముఖ్యమంత్రిగా మొదటిసారి కొల్లాపూర్ కి వచ్చిన రేవంత్ రెడ్డి గారు గతంలో తాను ఇచ్చిన హామీలను పక్కనబెట్టి,కొల్లాపూర్ అభివృద్ధి గురించి మరిచి,రైతాంగ సమస్యలను,పెండింగ్ ప్రాజెక్టులను విషయాలను మరిచి ఊపదంపుడు ఉపన్యాసాలు పరిమితమయ్యారే తప్ప కొల్లాపూర్ కు ఒరగబెట్టిందేమీ లేదని స్పష్టం చేశారు.. దశాబ్దాలుగా కాంగ్రెస్,%దీ=ూ% ప్రభుత్వాల్లో దగాకు గురికాబడిన 98 జీవో బాధితులకు,వాల్మీకి,మాదాసి కురువ సమాజానికి న్యాయం చేస్తా అన్న మాటలు మీ గొంతులోంచి వస్తాదేమో అని ఆశగా ఎదురుచూసిన కళ్ళకు మళ్ళీ కన్నీలే మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు..ఇంకెన్ని రోజులు వాళ్ళ ఆశలతో ఆడుకుంటారని ప్రశ్నించారు..? కుడికిల రైతులు,పెంట్లవెల్లి పిఎసిఎస్ రైతుల సమస్యలపై స్పష్టమైన ప్రకటన ఏదైనా చేస్తారేమో అని ఆశించిన రైతుల బాధలు మీకు కనిపించిలేవా ముఖ్యమంత్రి గారు..?బి నీ బహిరంగసభకు కూతవేటు దూరంలో హత్యకు గురికాబడ్డ బొడ్డు శ్రీధర్ రెడ్డి నిందితులను శిక్షించి ఆ ముసలి తల్లితండ్రులకు న్యాయం చేయడానికి మీకు ఏ శక్తి అడ్డుగా నిలిచింది ముఖ్యమంత్రి గారు..బి గత %దీ=ూ% ప్రభుత్వం కేసీఆర్ ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారనీ ఆయనను ఇంటికి పంపి మీ పార్టీకి మీ జూపల్లి కి ఓటువేసి గెలిపించిన



కొల్లాపూర్ ప్రజలను మభ్య పెడుతూ "నువ్వు కొట్టినట్లు చెయ్ నేను ఏడ్చినట్లు చేస్తా" అన్నట్లుగా సభలో మీ మంత్రిగారు నియోజకవర్గానికి అదనంగా ఇందిరమ్మ ఇండ్లు కావాలని, కొల్లాపూర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరితే మీరు చిరునవ్వులు చిందించి కొల్లాపూర్ ప్రజల చెవిలో పువ్వులు పెట్టి పోతారా ఇదెక్కడి రాజకీయం ముఖ్యమంత్రి గారు..ఇక్కడే తెలుస్తుంది మీకు,మీ మంత్రి గారికి కొల్లాపూర్ ప్రజల పట్ల ఉన్న ప్రేమ..కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కూడా మేమే చేస్తున్నామని చెప్పుకోవడం దివాళాకోరుతనాన్ని స్పష్టం చేస్తుంది.. ఇంకెన్ని రోజులు వారిపై మీరు మీ పై వారు విమర్శలు చేసుకుంటూ ప్రజలను మభ్య పెడతారని ప్రశ్నించారు..? ఈ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో వాళ్లకు పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించారు..

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

## కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి



**వెల్దండ జూలై19 పల్లె వెలుగు దినపత్రిక** మండల కేంద్రంలోని బస్టాండు నుండి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తామని పేర్కొన్నారు కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మిరియాల పద్మ రాజయ్య,, అన్నదానం కృష్ణయ్య, పురుషోత్తం చారి., పాండు చారి, జంగా చారి, జగన్ చారి, భరత్ గౌడ్, శంకర్ నాయక్, కాడు రామ్ నాయక్, ప్రవీణ్ రెడ్డి, శీను. పూజారి రాఘవేందర్ శర్మ కమల తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలందరికీ ఆహార భద్రత కార్డులు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం





**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జులై 19** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికల్లో నూతనంగా వచ్చిన ఆహార భద్రత కార్డు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కార్డులు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.. - పేదలను నిరుపేదలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే.. - పేద, నిరుపేదలకు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిది.. - భూపాలపల్లి నియోజకవర్గంలో పేదలందరికీ ఆహార భద్రత కార్డులతో పాటు సన్న బియ్యం అందిస్తూ ఎంతోమంది నిరుపేద కుటుంబాలను ఆదుకుంటుందన్నారు అలాగేఅర్హులైన పేదలందరికీ ఆహార భద్రత కార్డులు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే అన్నారు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో పాటు మండల అధికారులు రాజకీయ నాయకులు లబ్దిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల నీటి సమస్యపై శాశ్వతమైన చర్య తీసుకోవాలి -ఏబీవీపీ




**వెల్దండ జూలై 19 పల్లె వెలుగు దినపత్రిక** వెల్దండ మండలంలోని మాడల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలకు సంబంధించిన విద్యార్థినీల వసతి గృహంని తనిఖీ చేసిన ఏబీవీపీ నాయకులు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అక్కి వంశీ మాట్లాడుతూ మోడల్ జూనియర్ కళాశాల మరియు పాఠశాలో విద్యార్థినిల వసతి గృహంలో నీటి సమస్య గత కొన్ని నెలల నుంచి ఉంది అధికారులు తాత్కాలికంగా పరిష్కారాన్ని వెతుకుతూ వాటర్ ట్యాంకర్ తో కొన్ని రోజుల నీళ్లు నింపి చేతులు దులుపుకుంటున్నారు కానీ శాశ్వతంగా పరిష్కారం నిర్వహించడం లేదు దీనివల్ల విద్యార్థినిలు తీవ్రంగా ఇబ్బందికి లోనవుతున్నారు పాఠశాలకి కళాశాలకి ఆలస్యంగా వెళ్తున్నారు ఈ నీటి సమస్య పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది లేకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రేణుకుంట్ల శ్రీకాంత్ మండల కో కన్వీనర్ రేణుకుంట్ల శివ చరణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# భారత సైన్యంలో అహిర్ రేంజిమెంట్ [యాదవ రేంజిమెంట్] ఏర్పాటు చేయాలి.








**ఆత్మకూరు జులై 19 పల్లెవెలుగు** భారత సైన్యంలో అహిర్ రేంజిమెంట్ (యాదవ రేంజిమెంట్) ఏర్పాటు చేయాలనిఅఖిల భారత యాదవ మహాసభ రాయలసీమ జోన్ కన్వీనర్ శేషపణి యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెజాంగ్ లా రాజ్ కలశ యాత్ర ఆత్మకూరు చేరుకుంది .నంద్యాల టర్నింగ్ వద్ద అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు శివరామకృష్ణ యాదవ్ , రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్ నియోజకవర్గ కన్వీనర్ బాలస్వామి యాదవ్ యాదవ్ ల ఆధ్వర్యంలో కలశ యాత్ర కు ఘన స్వాగతం పలికారు పట్టణంలోని గొల్లపేట , గాంధీ పార్క్, గౌడ్ సెంటర్, వెంకటేశ్వర కల్యాణ మండలం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహి%శీ%చారు. ఈ సందర్భంగా యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి యాదవ్ మాట్లాడుతూ భారత సైన్యంలో అహిర్ రేంజిమెంట్ (యాదవ రేంజిమెంట్) ఏర్పాటు చేయాలని , రెజంగుల అనే ప్రాంతం నుండి వీర సైనికుల రక్తంతో తడిచిన మట్టిని కలశంగా ఏర్పాటుచేసి దేశమంతటా ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇది అహిర్ యాదవుల వీర ధైర్యం వారసత్వానికి ప్రతిక అన్నారు . 18 రాష్ట్రాలలో లక్ష కిలోమీటర్లు పవిత్ర కలశ యాత్ర చేయడం జరుగుతుందని తెలిపారు. 1962లో భారతదేశంలోని లడక్ లో జరిగిన రీజన్ లా పాస్ వద్ద మన సైన్యం చైనాతో పోరాడిందని, కుమవున్ రెజిమెంట్ లో 120 మంది యాదవ సైనికులు చైనా సైనికులతో పోరాడి 1310 మంది చైనా సైనికులను హతమార్చారన్నారు. 114 మంది ధైర్యవంతులైన అహీర్ యాదవులు భారతమాత రక్షణలో అమరులయ్యారన్నారు. వీరి జ్ఞాపకార్థం రెజాంగ్ లా రాజ్ కలశ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతల మోహన్ రావు యాదవ్, రాయలసీమ కన్వీనర్ శేషపణియాదవ్, రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్, జిల్లా కన్వీనర్ శివ కృష్ణ యాదవ్,నియోజకవర్గం నాయకులు బాలస్వామి యాదవ్ , ప్రచార కార్యదర్శి రమణ యాదవ్,సిద్దపల్లె శ్రీరాములు యాదవ్ , సుంకన్న, శ్రీపతిరావు పేట మధు యాదవ్, వడ్లరామాపురం బుర్ర గోవింద్, కురుకుంద నాగన్న యాదవ్, కరివేన నారాయణ యాదవ్, లక్ష్మన్న, ఓబులేసు, స్వామి యాదవ్, చిన్న గుమ్మడాపురం రాజేష్, పెద్ద గుమ్మడాపురం నాగశేషులు, సింగరాజుపల్లె రవి శంకర్ యాదవ్, ఎర్రమటం సుబ్బారాయుడు, కొత్త పల్లె సర్పంచ్ మోహన్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యాదవులు యాదవ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

## అధైర్య పడొద్దు పేదలకు అండగా తన ట్రస్ట్ ఉందన్న దశరథ్ నాయక్



**కడ్తాల్ జులై 19 పల్లెవెలుగు దినపత్రిక** కడ్తాల్ మండలంలోని రావిచెడు గ్రామపంచాయతీలో మృతి చెందిన సిరి సాలమ్మ . నామంతపూర్ గ్రామపంచాయతీ కి చెందిన జాల లక్ష్మయ్య అన్మాస్ పల్లి గ్రామపంచాయతీ పులేర్ బోర్డ్ తండకు చెందిన జటోత్ దేవుజా కుటుంబాలకు 5000 రూపాయల చొప్పున మూడు కుటుంబాలకు 15వేల రూపాయలు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అందించారు వారి కుటుంబాన్ని పరామర్శించి కడ్తాల్ మండలంలో పేదలకు తమ ట్రస్టు అండగా ఉంటుందని మనోధైర్యాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్ ప్రియా రమేష్ వసంత మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి మాజీ డైరెక్టర్ లయక్ అలీ నాయకులు కృష్ణయ్య రాములు రమేష్ మల్లేష్ రాజు మోబిన్ ప్రశాంత్ రవి వెంకటేష్ రమేష్ జానకిరామ్ జాన్యా శ్రీను రమేష్ హరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం







సిద్ధవటం పల్లెవెలుగు జూలై 19 మండలంలోని కనుమలోపల్లి నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సర్వసభ్య సమావేశం వైసిపి మండల అధ్యక్షులు నీలకంఠారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి పరిశీలకులు అనిషా రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏ కుల రాజేశ్వరి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు ఈ సమావేశంలో భాగంగా బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన 140 మోసపూరిత వాగ్దానాలను ప్రజలు బలయ్యారన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికి పైగా కావస్తున్న జగన్ ప్రవేశపెట్టిన అమ్మబడి పథకాన్ని కాపీ కొట్టి తల్లికి వందనం పథకాన్ని అరకొరగా అమలు చేసి ఇప్పుడు అది నారా లోకేష్ ఆలోచన అని గొప్పలు చెప్పుకుంటున్నారు అని అన్నారు ఇది చంద్రబాబు దిగజారుడు తనానికి నిదర్శనమని అన్నారు చంద్రబాబు నాయుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రాజ్యమేలుతున్న అరాచకం కక్ష సాధింపు పాలనను గురించి ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలతో పాటు మరికొన్ని సంక్షేమ పథకాలను సంవత్సరములోపే అమలు చేశారు అని అన్నారు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి ఇంటింటికి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు అనీషా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేసేందుకు రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో అనే అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి తప్పు చేశామని టిడిపి పార్టీ సానుభూతిపరులు ఇప్పుడు బాధపడుతున్నారన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఘనవిజయం సాధించడం ఖాయం అని అన్నారు అయితే వైఎస్ఆర్సిపి శ్రేణులు కూడా ప్రభుత్వ అరాచకాలను అడ్డుకొని ఎదురొడ్డి నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రాష్ట్రంలో అరాచకాలు అసత్యాలు వేధింపులు రాజ్యమేలుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, నీలకంఠారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుబ్బరామిరెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, కృష్ణ చైతన్య, పుల్లయ్య, ఎల్లయ్య, గోపాల్ స్వామి, ఎం వి సుబ్బారెడ్డి, చేపూరి ఓబయ్య, ఈశ్వర్ రెడ్డి, జానకి రామయ్య, రవి శంకర్ రెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బాబు మోసాన్ని ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయండి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 19పల్లెవెలుగు ఆళ్ళగడ్డ పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాడు ఆళ్లగడ్డమండలం మరియు మున్సిపాలిటీలకు సంబంధించి "మండల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి" సమావేశంలో భాగంగా "బాబు షూరిటీ ౦ మోసం గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆళ్లగడ్డ మండల ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి,కశెట్టి నాగేశ్వరరావు, ఎంపీపీలు జడ్పీటీసీలు సర్పంచులు వైకాపా నాయకులు, కార్యకర్తలు గంగుల అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ చంద్రబాబు మోసాన్ని ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని అదృష్టాన్ని ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని మనం దిగ్విజయంతం చేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలను మోసం చేసే అధికారంలోకి వచ్చిన చంద్రబాబు గురించి తెలపాలని వైయస్ జగన్ 2.0 ఖచ్చితంగా చేస్తారని నియోజకవర్గంలో కూడా 2.0 ఖచ్చితంగా అమలు చేస్తామని వైఎస్ జగన్ మీద ఏడుస్తున్నారన్నారు. ప్రతిపక్ష హెూదా ఉంటే ప్రజల సమస్యల మీద అసెంబ్లీలో పోరాడుతారన్నారు. దమ్ముంటే ప్రతిపక్ష హెూదా ఇచ్చి చూడండన్నారు. అసెంబ్లీ ప్రజా సమస్యల మీద పోరాటం ఉండదు కాబట్టి ప్రజాక్షేత్రంలోకి వెళ్తున్నామన్నారు ప్రజాక్షేత్రంలో వైఎస్ జగన్కు వచ్చే ప్రజా ఆదరణ చూసి కూటమి ప్రభుత్వం ఓర్వలేకపోతుందన్నారు. కూటమి ప్రభుత్వ ఎన్నికల సమయంలో ప్రజలను నమ్మించి ఏ విధంగా మోసం చేసిందో తెలపాలని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో%శ్రీ% ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి ప్రసంగించారు.

## వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శిగా భూమా కిషోర్ రెడ్డి నియామకం



ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 19 పల్లెవెలుగు వైఎస్ఆర్సిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా భూమా కిషోర్ రెడ్డిని వైకాపా అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి నియమించినట్లు భూమా కిషోర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బల్లోపేతానికి నా శక్తి మేర కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చికెన్ షాపు ఎత్తివేయాలని ధర్నా..

మల్కాజిగిరి పల్లెవెలుగు 19: అసోసియేషన్ నిబంధనలకు వ్యతిరేకంగా వెలుస్తున్న చికెన్ షాపు నుతొలగించాలని డిమాండ్ చేస్తూ చికన్ షాప్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం షాప్ ఎదుట ధర్నా నిర్వహించారు . అసోసియేషన్ నిబంధనల ప్రకారం షాపుకి షాపుకి 400 మీటర్స్ దూరం ఉండాలని నిర్ణహించినా , ఓల్డ్ సఫిల్గూడ డీమార్ట్ రోడ్లో కొత్త షాపు ఏర్పాటు చేస్తున్నారనీ షాపును మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. ఆసోసియేషన్ కు విరుద్ధంగా 150 మీటర్ల దూరంలోనే దౌర్జన్యంగా షాపు ఏర్పాటు చేస్తున్నారనీ ఇదేమని అడిగేందుకు వెళ్లిన అసోసియేషన్ పై కేసు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. గతంలో స్నేహా, వాన్ కాబ్ వంటి సంస్థలే అసోసియేషన్కు విరుద్ధంగా షాపులు గత సంవత్సరం 2024 స్నేహ గ్రూప్, వెన్కాబ్ గ్రూప్ లాంటి పెద్ద పెద్ద సంస్థలు అసోసియేషన్ నిర్ణయాన్ని కట్టుబడి వెళ్లిపోయాయన్నారు. ఇప్పుడు ఇక్కడ ఏర్పాటు చేసే చికెన్ షాపును తొలగించాలి అసోసియేషన్ నిబంధనల ప్రకారం దూరాన్ని పాటిస్తూ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ధర్నాలో మల్కాజిగిరి చిక్ షాపు ఓనర్స్ ఆసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ప్రతినిధులు నరేందర్ రెడ్డి, రాజేష్, వెంకటేష్, సత్యనారాయణ రెడ్డి, ఖాసీమ్, రాజమౌళి, గోపాల్ నాయక్బీ ఖన్నా, గౌలికర్ అశోక్, మహేందర్, దినీష్, సాయి, భరత్ తదిరలు పాల్గొన్నారు.




## అస్సాంలో బుల్డోజర్ చర్యలను వెంటనే నిలిపేయాలి: ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ..

### వెలుగోడులో నిరసన ప్రదర్శన ఎ మైనార్టీలపై దాడులను ఖండించిన నాయకులు..




పల్లెవెలుగు జూలై 19 వెలుగోడు:అస్సాం రాష్ట్రంలోని పేదలు మరియు మైనార్టీ వర్గాల ఇళ్లను బుల్లోజర్లతో కూల్చివేస్తున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్డిపిఐ) శ్రీశైలం అసెంబ్లీ ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణ మదీనా సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ, "అస్సాంలో బిజెపి ప్రభుత్వం రాక్షసత్వంగా వ్యవహరిస్తోంది. పేదలు, మైనార్టీలు, అణగారిన వర్గాలకు చెందిన ఇండ్లను బుల్డోజర్లతో కూల్చివేయడం తీవ్రంగా అన్యాయం. ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్య" అని అన్నారు. ఇలాంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని, దేశంలో ప్రతి ఒక్క భారతీయుడు ఈ దాడులను ఖండించాలని పిలుపునిచ్చారు.నిరసన కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి షేక్ తౌసీఫ్, కమిటీ సభ్యులు హఫీజ్ షఫీ,సద్దాం హుస్సేన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ గురించి రైతులకు అవగాహన సదస్సు.



శిరివెళ్ళ:- (పల్లెవెలుగు సిరివెళ్లమండల పరిధిలోని గుండంపాడు గ్రామంలో ఈనెల19వ తేదీన శనివారం ఉద్యాన శాఖ మరియు తుమ్మల ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మెగా డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కొత్తగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ గురించి రైతులకి అవగాహన మరియు ఆయిల్ పామ్ యొక్క సబ్సిడీ వివరాలు రైతులకి పూర్తిగా వివరించారు,అదేవిధంగా ఆయిలపామ్ సాగు గురించి అంతర పంటలు, దిగుబడి, మార్కెట్ గురించి మరియు డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడి ల గురించి జిల్లా ఉద్యాన అధికారి యు. నాగరాజు రైతులకు తేలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు , నంద్యాల ఉద్యాన అధికారి బి. హరేంద్ర వారితోపాటు తుమ్మల ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ కంపెనీ డివిజనల్ మేనేజర్ బి. నాగ మద్దిలేటి -తుమ్మల ఫీల్డ్ ఆఫీసర్ దస్తగిరి,మహేంద్ర డ్రిప్ కంపెనీ ప్రతినిధులు - **రేవనూరు రామాంజిరెడ్డి** గ్రామ సర్పంచ్, రైతులు మరియు గుండంపాడు గ్రామ ఉద్యాన సహాయకురాలు సుధ పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డి అరెస్ట్ ను ఖండించిన రోజా, రాచమల్లు

ఏపీ లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ పై వైసీపీ నేతలు మండిపడుతున్నారు. మాజీ మంత్రి రోజా కూడా దీనిపై స్పందించారు. మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తున్నానని తెలిపారు. ఏడాది పాలనలో చంద్రబాబు చేసిన ఒక్కటంటే ఒక్క మంచి పని లేదని విమర్శించారు. ఆయన పాలన గురించి ఎవరూ ప్రశ్నించకూడదనే లేని లిక్కర్ కేసును సృష్టించి ఇలా వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయిస్తున్నారని ఆరోపించారు. ఆయన పాపం పండే రోజు కూడా వస్తుందని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ను రాజకీయ కక్ష సాధింపుగా అభివర్ణించారు. ప్రభుత్వం పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైసీపీని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా తప్పుడు విచారణలు, అక్రమ అరెస్ట్లు చేస్తోందని ఆయన ఆరోపించారు.

## కొనేటమ్మ పల్లెలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం.



నందికొట్కూరు జూలై19(పల్లెవెలుగు నందికొట్కూరు మండల పరిధిలోని కొనేటమ్మ పల్లె గ్రామంలో సర్పంచ్ పోతుల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విధుల వెంట తిరుగుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ దామోదర్ రెడ్డి స్వచ్ఛతపై ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన స్వచ్ఛత ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా ఆరోగ్యవంతంగా ఉంటారని, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే విష జ్వరాలు వ్యాప్తి చెందుతాయన్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ గ్రామ స్వచ్ఛత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు ప్రకాశం, తిరుపాలు , వివిధ శాఖల అధికారులు సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నీలాపురం 10 వ బూత్ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**ప్రజలు మెచ్చేలా కూటమి పాలన**

**రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన**

**- 10 వ బూత్ కన్వీనర్ మాజీ ఎంపీటీసీ గోరంట్ల నర్సింహులు**



దువ్వూరు జులై 19 పల్లెవెలుగు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని నీలాపురం గ్రామం 10 వ బూత్ నందు బూత్ కన్వీనర్ మాజీ ఎంపీటీసీ గోరంట్ల నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వంలో చేపట్టిన పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ లు మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు మద్దిలేటి, పిల్లి వెంకటేష్,సుందర్ రావు, మరియు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి మండల సర్వసభ్య సమావేశం



ఒంటిమిట్ట పల్లెవెలుగు జూలై 19 మండల కేంద్రమైన ఒంటిమిట్ట హరిత కళ్యాణ మండపం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సర్వసభ్య సమావేశం వైసిపి మండల అధ్యక్షులు శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి పరిశీలకులు అనిషా రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏ కుల రాజేశ్వరి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఇరగామిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు ఈ సమావేశంలో భాగంగా బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన 140 మోసపూరిత వాగ్దానాలను ప్రజలు బలయ్యారన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికి పైగా కావస్తున్న జగన్ ప్రవేశపెట్టిన అమ్మబడి పథకాన్ని కాపీ కొట్టి తల్లికి వందనం పథకాన్ని అరకొరగా అమలు చేసి ఇప్పుడు అది నారా లోకేష్ ఆలోచన అని గొప్పలు చెప్పుకుంటున్నారు అని అన్నారు ఇది చంద్రబాబు దిగజారుడు తనానికి నిదర్శనమని అన్నారు చంద్రబాబు నాయుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రాజ్యమేలుతున్న అరాచకం కక్ష సాధింపు పాలనను గురించి ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలతో పాటు మరికొన్ని సంక్షేమ పథకాలను సంవత్సరములోపే అమలు చేశారు అని అన్నారు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి ఇంటింటికి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు అనీషా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేసేందుకు రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో అనే అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి తప్పు చేశామని టిడిపి పార్టీ సానుభూతిపరులు ఇప్పుడు బాధపడుతున్నారన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఘనవిజయం సాధించడం ఖాయం అని అన్నారు అయితే వైఎస్ఆర్సిపి శ్రేణులు కూడా ప్రభుత్వ అరాచకాలను అడ్డుకొని ఎదురొడ్డి నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రాష్ట్రంలో అరాచకాలు అసత్యాలు వేధింపులు రాజ్యమేలుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, శివ నారాయణ, రామిరెడ్డి, నారాయణరెడ్డి, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కేసీఆర్ పదేళ్ల పాలన 'ఆహా నా పెళ్లంట'లో కోట శ్రీనివాసరావు తిన్న కోడిలా ఉండేది: జగ్గారెడ్డి

పదేళ్ల కేసీఆర్ పాలన 'ఆహా నా పెళ్లంట' సినిమాలో కోట శ్రీనివాసరావు తిన్న కోడిలాగా ఉండేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నేతలు తిడుతుంటే తన రక్తం మరుగుతోందని అన్నారు. గాంధీ భవన్లో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనపై సిద్ధిపేట, సిరిసిల్లా, గజ్వేల్ నియోజకవర్గాల్లో సమావేశాలు పెట్టేందుకు సిద్ధమా అని కేటీఆర్కు సవాల్ విసిరారు. చర్చకు మీ కుటుంబం సిద్ధమంటే, మా కాంగ్రెస్ కుటుంబం కూడా సిద్ధంగా ఉందని అన్నారు. ఈ సమావేశానికి అయ్యే ఖర్చును కూడా రేవంత్ రెడ్డి భరిస్తారని హామీ ఇచ్చారు.

# నీటి కుంటలు తలపిస్తున్న సిసి రోడ్డు

### నాటు వేసి నిరసన తెలుపకముందే స్పందించండి : కాంగ్రెస్

**శిరివెళ్ల : పల్లెవెలుగు** సిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో పోలీస్ స్టేషన్ కి కూతవేటు దూరంలో ప్రధాన రహదారి నీటి కుంట ను తలపిస్తున్నదని నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సలీం ఖాన్ పేర్కొన్నారు. నీటి కుంటలు తలపించే రహదారిపై వరి నాటు వేసి నిరసన తెలుపకముందే గ్రామపంచాయతీ పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బి ఎంపీడీవో ఇతర ప్రజాప్రతినిధులు స్పందించి నీటి నిలకడ లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రధాన రహదారిపై వర్షపు నీరు డ్రైనేజీ నీరు ఏకమై పొంగి పొర్లుతూ ఉంటాను తలపిస్తూ ఉన్నప్పటికీ అందించే నాయకుడు గానీ అధికారులు గానీ లేరని కాంగ్రెస్ పార్టీ నేత ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్ సైకిళ్ళు ఆటోలు బస్సులు వెళ్లిన ప్రతిసారి పాదాచార్యులు ప్రజలు అటువైపు వెళ్లాలంటే ఎక్కడ బురద అంటుకుంటుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సలీం ఖాన్ తెలియజేశారు. ప్రధాన రహదారిపై నీరు నిలిచి నీటి కుంట ను తలపిస్తూ ఉంటే చిన్నపాటి పరిష్కారం చూపి సమీపంలోని డ్రైనేజీ కాలువల్లో వెళ్లే విధంగా చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నదని కాంగ్రెస్ పార్టీ నేత విమర్శించారు. సిరివెళ్ల మండల కేంద్రము అతిపెద్ద మేజర్ పంచాయతీలో చిన్నపాటి సమస్యను కూడా పరిష్కరించలేకపోవడం పట్ల నాయకులు అధికారుల వైఫల్యం అని అన్నారు. సమస్యను అతి త్వరగా పరిష్కరించాలని గ్రామపంచాయతీ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నామని లేదంటే కాంగ్రెస్ పార్టీ నీటి కుంటలు తలపించే రోడ్డుపై నాటు వేసే నిరసన కార్యక్రమం చేపడతామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరియు సిరివెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పటాన్ సలీం హెచ్చరించారు.



# బనకచర్ల ప్రాజెక్టు అక్రమ నిర్మాణాన్ని అడ్డుకుంటాం.





### రేవంత్ రెడ్డి దురాలోచనలను తెలంగాణ ప్రజలకు వివరిస్తాం: బిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా ఇంచార్జ్ కోగిల మహేష్

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లెవెలుగు ) జూలై 19:** గోదావరి 200 టీఎంసీ జలాలను బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అక్రమంగా తరలించుకుపోవడానికి ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు దానికి వంత పాడుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుర్మార్గాలను తెలంగాణలో ఉన్న ప్రతి గడపకు తీసుకెళతామని టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా విద్యార్థి విభాగం ఇన్చార్జ్ కోగిల మహేష్ అన్నారు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించి బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.లి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు 10 సంవత్సరాల కేసీఆర్ గారు బంగారు తెలంగాణ విమానం కోసం కృషి చేస్తే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పట్ల తెలంగాణ విద్యార్థులు ఆలోచన చేయాలని కోగిల మహేష్ వారికి వివరించారు... తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడుకి గురుదక్షిణ కింద తెలంగాణ గోదావరి జలాలను బనకచర్ల ప్రాజెక్టు ద్వారా అక్రమంగా తరలించకపోవడానికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్న విధానాన్ని తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు మీద ప్రేమ ఉంటే రేవంత్ రెడ్డి ఆస్తిపాస్తులను రాసి ఇవ్వాలి కానీ తెలంగాణ జలాలను కట్టబెట్టాలని చూస్తే ప్రజాక్షేత్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు.తెలంగాణ జలాలను ఆంధ్రప్రదేశ్కు ఇవ్వడానికి తెలంగాణ రేవంత్ రెడ్డి సొత్తు కాదని ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ బంగారు తెలంగాణ చేసి తెలంగాణ సకలజనుల అభివృద్ధికి కృషి చేస్తే రేవంత్ రెడ్డి గారు కేవలం నిధులు వారి కుటుంబానికి నియామకాలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నీళ్లు ఆంధ్ర ప్రాంత పెత్తందారులకు అందించాలని కుట్ర చేస్తున్నారని కోకిల మహేష్ తెలిపారు బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చినట్లయితే మరో తెలంగాణ ఉద్యమాన్ని చవిచూడాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఆ ఉద్యమానికి విద్యార్థి విభాగం నాయకత్వం వహిస్తుందని కేసీఆర్ ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా తెలంగాణలో ప్రతి గడపకు తీసుకెళ్తామని తెలంగాణ వనరులను ఆంధ్ర ప్రాంతానికి దోచిపెడుతున్న ఈ ప్రభుత్వ కుట్రలను వివరిస్తామని వారు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం ద్వారా కమిషన్లు పొందవచ్చు అనే ఆలోచన తప్ప రేవంత్ రెడ్డి కి తెలంగాణ సమాజం పట్ల ఎలాంటి ప్రేమ లేదని

కేవలం సంపాదన లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు యావత్ విద్యార్థుల లోకాన్ని ఏకం చేసి త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి విద్యార్థి నాయకులు పర్యటించి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ నాయకత్వంలో కార్యక్రమాలను చేపట్టి ప్రభుత్వం మెడలు వంచి బనకచర్లను అడ్డుకుంటామని కోకిల మహేష్ తెలిపారు. .. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి జిల్లా నాయకులు చిగురు దేవేందర్ విద్యార్థులు పాల్గొన్నారు

# 2024-25 విద్యా సంవత్సరం 10 ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఘన సన్మానం.





### ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రోత్సహానికి పూర్వ విద్యార్థుల ముందడుగు.

### స్కూలుకు ఏ అవసరం వచ్చినా అండగా నిలుస్తామన్న పూర్వ విద్యార్థులు.

**కేసముద్రం, జులై 19(పల్లెవెలుగు** కేసముద్రం విలేజి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 2024-25 విద్యా సంవత్సరం పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను 1994-95 లో కేసముద్రం విలేజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు. కేసముద్రం విలేజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 569 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన గుండెల యశ్వంత్, 552 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిన చరణ్, 531 మార్కులతో తృతీయ స్థానం సాధించిన బానోత్ శివకుమార్ లను 1994-95 పదవ తరగతి పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించి, పథకాలతో పాటు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులలో దీకొండ భాస్కర్ మాట్లాడుతూ శిలలను శిల్పాలుగా మార్చే వ్యక్తులే పాఠాలు బోధించే ఉపాధ్యాయులన్నారు. 1994-95 స్కూల్ ఫస్ట్ బ్యాచ్ ప్రథమ స్థానంలో నిలిచిన కదిర రవీందర్ మాట్లాడుతూ గురువు లేనిదే తన జీవితం లేదన్నారు. డ్రాప్ ఔట్ స్టూడెంట్ అయినా తనను అప్పటి ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి గుర్తించి స్కూల్లో మళ్లీ చేర్పించడం ద్వారా తాను ఉన్నతమైన చదువులు చదువుకున్నానని, విద్యార్థులు ఎవరు తమని తాము తక్కువగా అంచనా వేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆణిముత్యాల లాంటి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, హిందీ పండిట్ పాశికంటి కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని విద్యార్థులు శ్రద్ధగా గ్రహించాలని, కష్టమైనా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. తను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని విద్య అనే ఆయుధంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎదిగి కొన్ని వందల మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్నానని, విద్య తనను జీవితంలో గర్వపడేలా తయారు చేసిందని తెలిపారు. మడిపల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులను

చదివించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి గ్రామానికి, స్కూలుకు మంచి పేరు తెచ్చేలా సహకరించాలని కోరారు. ఊటుకూరు రాజు మాట్లాడుతూ స్కూల్ కి ఏ కష్టం వచ్చినా అందరం అండగా నిలుస్తామని తెలిపారు. భాషబోయిన వెంకన్న మాట్లాడుతూ తన కుమారుడు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి పోలీసు ఉద్యోగం పొందాడని, విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు కూడా అందిస్తానని తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసిన పూర్వ విద్యార్థి కదిర రవీందర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండి సర్వర్, తుంపిల్ల వెంకన్న, చెవుల కుమారస్వామి, వాగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్ జెండర్లకు ఉపాధి నైపుణ్య శిక్షణ

**ములుగు జిల్లా బ్యూరో( పల్లెవెలుగు) జూలై 19 :**

ట్రాన్స్ జెండర్ల యొక్క సంక్షేమము కొరకు నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు రంగ సంస్థల్లో ఉపాధి కల్పించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు ములుగు జిల్లా సంక్షేమ అధికారి టి.రవి గారు ఒక్క ప్రకటనలో తెలిపారు. ఇందులో బాగంగా వివిధ రంగాలలో

అనగా డ్రైవింగ్, ఫోటో అండ్ వీడియోగ్రఫీ, బ్యూటీషియన్, జనపనార సంచుల తయారీ, టైలరింగ్, లాజిస్టిక్స్ తదితర రంగాలలో న్యైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న ట్రాన్స్ జెండర్లకు ఈనెల 23 లోగా ఆన్లైన్ లో గల డిపార్టుమెంటు వెబ్ సైట్ %ష్ట్రజా%:// డబ్ల్యూ డి ఎస్ సి .తెలంగాణ.గవర్నమెంట్.ఇన్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలెను

# ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి.




**శిరివెళ్ల జులై 19 పల్లెవెలుగు:** హెల్మెట్ ధరించడం రోడ్డు భద్రత నియమాలు పాటించడం వాహనదారులు శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు,ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గోవింద పల్లె గ్రామ పరిధిలో జాతీయ రహదారి పై రోడ్డు నియమాల గురించి టూ విలర్లు అవగాహన కల్పించారు. వాహనం నడిపే సమయంలో నిర్లక్ష్యం, మద్యం తాగడం అజాగ్రత్త తదితర మానవ తప్పిదాల వల్ల అధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు రహదారి నియమాల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం అన్నారు.ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, పెద్ద వాహనాలు నడిచేటప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరి అని మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదనే లక్ష్యంతో అవగాహన కల్పిస్తున్నామని సిఐ దస్తగిరి ఎస్ఐ చిన్న పీరయ్య అన్నారు.

# ఆత్మకూరు టౌన్ సీఐ రాము ఓవరాక్షన్....

### పట్టణ తెలుగు యువత అధ్యక్షునిపై చేయి చేసుకున్న సిఐ.. రోడ్డుపై బైక్ ఉంచడమే కారణం...

**ఆత్మకూరు జులై 19 (నంది పత్రిక)** మోటార్ సైకిల్ ను రోడ్డుపై పార్క్ చేశాడన్న నెపంతో ఆత్మకూరు టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు నరేష్ పై సీఐ ఓవరాక్షన్ తో రెచ్చిపోయి చేయి చేసుకున్న ఆత్మకూరు టౌన్ సిఐ రాము. యువకుడిపై చేయి చేసుకున్న సీఐ రాము సంఘట విజువల్స్ అంతా సీసీ ఫుటేజ్ లో రికార్డు అయిన వైనం. ఆత్మకూరు టౌన్ సీఐ గా బాధ్యతలు చేపట్టినప్పటినుండి స్టేషన్ కు వచ్చిన మహిళలపై అసభ్య పదజాలంతో దూషిస్తున్నాడంటూ సిఐ పై పలు ఆరోపణలు. బండి తీస్తున్న తనను చేతులతో కాళ్లతో తన్నాడు అని సీఐ రాము పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని తెలుగు యువత అధ్యక్షుడు నరేష్.

# మైనార్టీ గురుకులంలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం



**ములుగు జిల్లా బ్యూరో, ( పల్లెవెలుగు ) జూలై 19 :** ములుగు జిల్లా దేవగిరి పట్నం మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో -5, 6వ తరగతిలో - 3, 7వ తరగతిలో %-% 3, 9వ తరగతిలో %-% 3 సీట్లు ఖాళీలు ఉన్నాయి. వీటి భర్తీకి ఓసి బిసి ఎస్టి కేటగిరికి చెందినా కన్వర్ట్ టెడ్ క్రిస్టియన్ వారైతే రిజిస్టర్ అయిన చర్చి ఫాదర్ చే ధ్రువికరించబడిన బాప్టిజం సర్టిఫికేట్ మరియు ఎస్సీ కి చెందినా వారైతే ఎమ్మార్వో చే ధ్రువికరించిన బిసి - సి సర్టిఫికేట్ సమర్పించవలసి ఉంటుంది. దరఖాస్తు చేసుకొనే వారు తేది 25-07-2025 లోగా నేరుగా మైనారిటీ బాలికల గురుకుల పాటశాలలో దరఖాస్తు చేసుకోగలరని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి యం.సర్ధార్ సింగ్ తెలిపినారు. పూర్తి వివరాలకు 7995057915 ను సంప్రదించగలరు

# మేడారం ఆలయ ఆధునీకరణ పనుల పై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం



**ములుగు జిల్లా బ్యూరో (పల్లెవెలుగు) జూలై 19** మేడారం లోని సమ్మక్క సారలమ్మ ఆలయ ఆధునీకరణ పనులపై రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమీక్ష సమావేశం. హాజరైన దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, కమిషనర్ వెంకట్రావు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, గిరిజన సాంస్కృతిక శాఖ అధికారులు, ఆలయ పూజారులు, నిపుణులు. పూజారుల కోరిక మేరకు భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వ అధికారులను కోరడం జరిగింది ఆదివాసీ గిరిజన సంస్కృతి, సమ్మక్క సారలమ్మ ల తెగువ ఉట్టిపడేలా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయించారు అమ్మల గద్దెల్లో ఎలాంటి మార్పులు చేయకుండా ఆలయ పరిసరాల్లో ఆధునీకరణ పనులు. పూజారుల విశ్రాంతి గదులు, అత్యవసర సేవలు, భద్రత, వైద్య సిబ్బంది, మీడియా కోసం అదనపు వసతులు కల్పించేలా అధికారులకు ప్రతిపాదనలు తెలిపారు



# కుల గణన సర్వేడేటాను ప్రభుత్వానికి అందించిన నిపుణుల కమిటీ






## కులగణన డేటాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**సచివాలయం న్యూస్ టుడే ( తెలంగాణ బ్యూరో ) జూలై 19** తెలంగాణాలో నిర్వహించిన కులగణన కేవలం డేటా కాదని, రాష్ట్ర ప్రజల హెల్త్ చెకప్ గా సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణన సర్వే విజయవంతంగా నిర్వహించామని, రాష్ట్రంలో బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయాన్ని అమలు చేసేందుకు ఈ నివేదిక ఉపయోగపడుతుందన్నారు. అర్బన్, రూరల్ ఏరియాల మధ్య వ్యత్యాసాలు, ఇందుకు కారణాలపై నిపుణుల కమిటీ అధ్యయనం చేయాలని కోరుతున్నానని, ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని కమిటీని కోరుతున్నట్లు, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించింది. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే %- 2024 (రాజుజుజుజూజూ%) పూర్తి శాస్త్రీయంగా, విశ్వసనీయంగా ఉందని నిపుణుల కమిటీ తన నివేదికలో అభిప్రాయపడింది. తెలంగాణలో పూర్తి చేసిన ఈ సర్వే చారిత్రాత్మకమని, దేశానికి రోల్ మాడల్ గా నిలుస్తుందని కమిటీ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీహెచ్ఆర్డీ) లో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డికి ఇండిపెండెంట్ ఎక్స్ పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణుల కమిటీ సభ్యులు 300 పేజీల నివేదికను సమర్పించారు. నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలు, సూచనలను మంత్రిమండలి సమావేశంలో చర్చించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయాన్ని అమలు చేసేందుకు ఈ నివేదిక ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు, అందుకు కారణాలపై నిపుణుల కమిటీ అధ్యయనం చేయాలని కోరారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని కమిటీని కోరారు సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు రాష్ట్ర మంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ను నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటాను ప్రత్యేకంగా ఎంట్రీ చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటుంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్ సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేసుకునే వీలు కల్పించింది. ఈ సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో 1,15,71,457 గృహాలు ఉన్నాయి. 1,12,36,849 (97.10%) కుటుంబాల నుంచి 3,55,50,759 మంది ఈ సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సమగ్ర కుల గణన సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీలు 61,91,294 మంది (17.42%), ఎస్టీలు 37,08,408 మంది (10.43%), బీసీలు 2,00,37,668 మంది (56.36%), ఇతర కులాలకు చెందిన వారు 56,13,389 మంది (15.89%) మంది ఉన్నట్టు తేలింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి గారి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర్య నిపుణుల వర్కింగ్ గ్రూపును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ డేటాను సేకరించిన పద్ధతి శాస్త్రీయంగా నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత, వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సర్వే సహాయపడుతుందని కమిటీ సూచించింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావుతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అలాగే, వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డితో పాటు, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

# 50 కేజీల బియ్యం అందజేసిన మార్కెట్ చైర్మన్.



**కేసముద్రం, జులై 19(పల్లెవెలుగు:** కల్వల గ్రామానికి చెందిన ఆరేపు వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి. కుటుంబానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి 50 కిలోల బియ్యం అందజేయగా శనివారం కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు గండి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఎల్లా గౌడ్ లు కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పెదగాని రవి, కాంగ్రెస్ నాయకులు మేక వెంకన్న, దాసరి వీరస్వామి, వేల్పుల యాకయ్య, జల్లే వెంకటయ్య, ఆరేపు వీరయ్య, పారానంది శ్రీను, జల్లే పుల్లయ్య, యూత్ సభ్యులు ఆరేపు అనూఫ్, ఆరేపు ప్రవీణ్, జల్లె భాష తదితరులు పాల్గొన్నారు.

# సీసీటీవీ కెమెరాల సహాయంతో గొలుసు దొంగతనం నేరస్తుల పట్టివేత.

### వివరాలు వెల్లడించిన డిఎస్పీ తిరుపతిరావు.



**కేసముద్రం, జులై 19(పల్లెవెలుగు** శుక్రవారం కల్వల గ్రామ శివారులో జరిగిన రెండు తులాల బంగారు గొలుసు అపహరణ కేసులో నిందితులకు సిసి కెమెరాలతో పట్టుకున్నట్లు మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు శనివారం పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో వివరాలను వెల్లడించారు. కల్వల గ్రామానికి చెందిన బొడ్డు వెంకటమ్మ(65) అను వృద్ధ మహిళ శుక్రవారం ఉదయము అందాజ 11:00 గంటల సమయంలో తన చేను వద్ద రోడ్డు పక్కన పని చేసుకుంటుండగా సదరు మహిళా దగ్గరికి ఇద్దరు వ్యక్తులు బ్లూ కలర్ స్కూటీ పై కల్వల నుండి మహబూబాబాద్ వైపుగా వెళ్తూ వృద్ధ మహిళ ఒంటరిగా ఉండడం గమనించి తనపై దౌర్జన్యం చేస్తూ తన మెడలోని బంగారు గొట్టాల గొలుసుని తెంచుకుని బండిమీద పారిపోయారని, సమాచారం తెలియడంతో కేసముద్రం పోలీసులు వెళ్లి అక్కడ వారు ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరా పెట్టుకోగా అందులో ఉన్న నీలి రంగు స్కూటీ ని, నేరస్తులని కెమెరా సహాయంతో గుర్తించి వారి పైన నిఘా పెట్టి, కేసును చేధించే క్రమంలో పోలీసులు 5 టీం లుగా విడిపోయే మహబూబాబాద్, నెల్లికుదురు, గూడూర్ వైపు నిఘా పెట్టి గాలిస్తుండగా శనివారం ఉదయం సుమారు 12:00 గంటల సమయంలో ఇనుగుర్తి, కోరుకొండపల్లి రోడ్ దగ్గర సదరు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి దొంగసొత్తు, స్కై బ్లూ రంగు స్కూటీ, రెండు సెల్ ఫోన్ లను స్వాదీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. ప్రజలు సిసి కెమెరాల యొక్క ఉపయోగాన్ని గుర్తించి, ఒక్క కెమెరా వంద మంది వ్యక్తులతో సమానం, కావున గ్రామాలలో ముఖ్యమైన ప్రాంతాలలో సిసి కెమెరాలు పెట్టుకోవాలని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాం నాథన్ కేకాన్ సూచించారని తెలిపారు. ఈ కేసును చేధించే క్రమంలో మొత్తం పర్యవేక్షించిన మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, రూరల్ సీఐ పి.సర్వయ్యని, సిసిఎస్ సిఐ హతిరం ని, కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్, నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు, సిసిఎస్ ఎస్సై తాహెర్ బాబా లను, సిబ్బందిని అందరిని ఎస్పీ మహబూబాబాద్ రామ్ నాద్ కేకన్ అభినందించినట్లు డిఎస్పీ తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ అఫ్ క్రెడిట్ అందజేత.



**ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు,చీఫ్ బ్యూరో జులై 19పల్లెవెలుగు**ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అనారోగ్య బాధితురాలి కుటుంబానికి శనివారం అందజేశారు. జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామానికి చెందిన లింగాల ప్రియదర్శిని అనే మహిళ బ్రెయిన్ కు సంబంధించిన వ్యాధితో బాధపడుతోంది. ఈమెకు న్యూరో సర్జరీ నిమిత్తం రూ.1లక్ష సిఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) రూపంలో మంజూరైంది. దీనికి సంబంధించిన ఎల్.ఓ.సిని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు శనివారం ఉదయం గొల్లపూడిలో అందజేశారు. ఆమెకు శస్త్రచికిత్స విజయవంతమై ఆరోగ్యకరంగా ఉండాలని ఆకాంక్షించారు. కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నడిచేదేవుడు భగవంతుడు

**మంత్రాలయం జూలై19 పల్లెవెలుగు (ప్రతినిధి)** కంచిపరమాచార్యస్వామి వారి పర్యటనలో భాగంగా ఒక గ్రామంలో పూజ పూర్తి చేసి భక్తులకు తీర్థమిస్తున్నారు. ఒకఇల్లాలు తన కుమార్తెను, అయిదేండ్ల పిల్లను వెంట బెట్టుకుని తీర్థం పుచ్చు కోవడానికి వచ్చింది. స్త్రీలందరూ ఒక ప్రక్కగా, పురుషులొక ప్రక్కగా నిలబడి, తీర్థం పుక్కుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సందడిలో ఆపిల్లమెళ్ళో ఉన్న బంగారు గొలుసును ఏపుణ్యాత్మురాలో తస్కరించి దాచేసింది. గొలుసు పోగొట్టుకున్న పిల్ల ఏడవ సాగింది. అమ్మలూ అక్కలంతా అయ్యో గొలుసు పోయిందా! అంటూ పిల్లనూ, తల్లినీ ఊదారుస్తూ ఉన్నారు. తక్కిన స్త్రీలందరితో పాటు ఆ పిల్ల తల్లికూడా తీర్థం పుచ్చుకునేందుకు వరుసలో నిలబడింది. స్వామిని సమీపించింది. తక్కిన వారందరికీ తీర్థమిచ్చి, ఆమెను మాత్రం వరుసలో నుండి తప్పుకుని, ప్రక్కగా నిలబడమన్నారు స్వామి. స్వామి అలా ఎందుకన్నారో ఎవరూ ఊహించ లేక పోయారు. ఇంతలో ఒకముసలావిడ తీర్థం తీసుకోవడానికి స్వామి దగ్గరకు వచ్చి చెయ్యి చాపింది.

**ఆమెను ఉద్దేశించి స్వామి, ఇచ్చేసెయ్యి అన్నారు.** నాదగ్గరేముంది ఇవ్వడానికి?అన్నదా ముసలమ్మ. ఒక్కటి చాలదా, ఇంకాఎన్నో పాపాలనుమూట కట్టు కుంటావా? అన్నారు స్వామి. ఆమాటలు విని కొందరు ఆడవారు చీరె విదిలించ మని అన్నారు. పరిశీలించగా చీరమడతల్లో దాచిన బంగారం గొలుసు బయట పడ్డది. దాన్ని తీసి స్వామివద్ద పెట్టారు. గొలుసుపోగొట్టుకున్న ఇల్లాలిని స్వామి దగ్గరకు పిలిచారు. తీర్థం ఇచ్చారు. ఇలా అన్నారు. అదిగో నీగొలుసు తీసుకో. ఇక నుంచి మాత్రం చెయ్యవద్దన్న పని చెయ్యకు అన్నారు స్వామి. ఇకమీదట ఎప్పుడూ అట్లా చెయ్యను స్వామీ అంటూ చెంపలు వేసుకుని ఆగృహిణి, పమిట కొంగుతో కన్నులు తుడుచుకుంది. ఏమిటా ఇల్లాలు చేసిన తప్పు ఆమెభర్త ఆ ఊళ్ళో ఒక గుమాస్తా ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగానికి టైం తప్పకుండా వెళ్ళాలి. తనకు అన్నం వడ్డించి తరువాత పూజకు వెళ్ళమని భార్యతో చెప్పాడు. కాని, పూజకు ముందుగా పోవాలని తొందరపడి, ఆదరాబాదరాగా అన్నం వండి, అక్కడ పడేసి, పిల్లను తీసుకుని గబాగబా బయలు దేరి వచ్చింది ఇల్లాలు. తీర్థం మీద నీకెంత శ్రద్ధ ఉన్నా నీధర్మాన్ని నీవు వదలి పెట్టకు, నీభక్తి కంటే అది అధికమైంది. అని ఆమెకు బోధపడింది. ఎంతటి స్వల్ప విషయంలో నైనా తమ కర్తవ్యనిర్వహణలో స్త్రీలూ, పురుషులూ అప్రమత్తులుగా ఉండడం అవసరమని బోధించారు స్వామి

# కోడలు గొప్పదనం...!

## -కొడుకు పెట్టె పిండాలకన్నా కోడలు పెట్టే దీపానికి ఎక్కువ ప్రాధాన్యత



**మంత్రాలయం జూలై19 పల్లెవెలుగు (ప్రతినిధి)** అది కోడలి గొప్పతనం. కూతురా కోడలా ఎవరు ప్రధానం...???అనే ప్రశ్నకు 'కోడలే' అని సమాధానం చెపుతుంది భారతీయ ధర్మం.ఎందుకో తెలుసా! చీర మార్చుకున్నంత సులువుగా ఇంటి పేరును మార్చుకోగలిగే అసాధారణ త్యాగశీలి కోడలు.!కన్నవారు ఎంతటి ఉన్నతులైనా తన అభ్యున్నతిని అత్తవారింట్లో వెతుక్కునే గుణశీలి కోడలు.!తండ్రికి పంచభక్ష్యాలు పెట్ట గలిగే స్తోమత ఉన్నా భర్త పెట్టే పచ్చడిమెతుకుల్లోనే కమ్మటి రుచిని వెతుక్కోగల భాగ్యశీలి కోడలు. తాను మెట్టినింటి పట్టపురాణి. అయినా సరే ఒక దాసిలా అందరికీ సేవచేసి అలసిపోయి మంచానికి ఒరిగి కష్టాన్ని మరచి మరునాడు ఉదయమే గృహ సేవకు సిద్ధమయ్యే 'శ్రమజీవి' కోడలు! కుడికాలు పెట్టి కోడలు తన ఇంటిలోకి రాగానే, అమ్మ కోసం బెంగపెట్టుకున్న పసివాడిలా ఎగిరి గంతు లేస్తాడు ఆకోడలి మామగారు. ఎందుకోతెలుసా రేపట్నుంచి అందరికీ అన్నం పెట్టే అమ్మే కదా! కోడలు..! కొడుకు పెళ్ళికోసం వేసిన పందిరి ఆకులపై కూర్చున్న పితృ దేవతల కోసం నాంది శ్రాద్ధం పెట్టి, మన వంశాన్ని ఉద్ధరించగలిగే సమర్థురాలైన గొప్పకోడలిని ఎంచుకున్నాను అని గర్వంతో చెపుతాడు మామయ్య. ఎందుకంటే కోడలే అత్తింటికి అసలు కాంతి ! ఏఇంట కొడలిని తక్కువ చేసి కూతురిని గొప్పగా కీర్తిస్తారో ఆఇంటి గృహలక్ష్మి చిన్న బుచ్చుకుని వెళ్ళి పోతుంది, ఎందుకో తెలుసా.? కోడలే గృహలక్ష్మి. అందరు ఆనందంగా ఉండాలి. అందులో మీరు, నేను కూడా ఉండాలి.

# తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

### రికార్డులు పరిశీలించిన జాయింట్ కలెక్టర్ పి .దాత్రిరెడ్డి



**ముదినేపల్లి,చీఫ్ బ్యూరో జూలై 19 పల్లెవెలుగు** :స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కార్యాలయంలోని రికార్డులను, పరిశీలించి ప్రతి ఫైలును జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులలో రికార్డు రూమును జాగ్రత్తగా నిర్వహించుకోవాలన్ని సూచించారు.కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లతీఫ్ పాషా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# అమితవేగంతో దూసుకెళ్లే విమానం అభివృద్ధి చేస్తున్న నాసా

అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా కొత్త రకం విమానాన్ని అభివృద్ధి చేస్తోంది. దీని పేరు ఎక్స్-59. ఈ సూపర్‌సోనిక్ జెట్, శబ్ద వేగాన్ని మించి ప్రయాణించే సామర్థ్యం కలిగిన ఒక వినూత్న విమానం. ప్రస్తుతం కాలిఫోర్నియాలోని లాక్‌హీడ్ మార్టిన్ స్కంక్ వర్క్స్ ఫెసిలిటీ పెయింట్ బార్న్ లో తుదిమెరుగులు దిద్దుతున్నారు. సాధారణ సూపర్‌సోనిక్ విమానాలు ఉత్పత్తి చేసే బిగ్గరగా ఉండే సోనిక్ బూమ్‌ను 'సోనిక్ థంప్'గా తగ్గించేలా ఇందులో వినూత్న సాంకేతిక పరిజ్ఞాన వినియోగిస్తున్నారు. ఇది సూపర్ సోనిక్ వేగంతో కమర్షియల్ ప్రయాణాన్ని మరింత సాధ్యం చేస్తుంది. నాసా బ్లాగ్ పోస్ట్ ప్రకారం, ఈ ఎక్స్-59 విమానం గంటకు 1,535 నుండి 3,045 మైళ్ల వేగంతో (మాక్ 2 నుంచి మాక్ 4) ప్రయాణించగలదని అంచనా. ప్రస్తుత వాణిజ్య విమానాలు గంటకు సుమారు 600 మైళ్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఈ కొత్త విమానం న్యూయార్క్ నుంచి లండన్ వంటి అంతర్జాతీయ మార్గాలలో ప్రయాణ సమయాన్ని సగానికి తగ్గించగల సామర్థ్యం కలిగి ఉంది. సాధారణంగా న్యూయార్క్ నుంచి లండన్ కు 7 గంటలు పడితే, ఈ విమానం మూడున్నర గంటల్లోనే ఈ ప్రయాణాన్ని పూర్తి చేయగలదు. "ఈ దశకు చేరుకోవడం మా బృందానికి ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ఎక్స్-59 పెయింట్ బార్న్ నుండి బయటకు వచ్చినప్పుడు, దాని కొత్త రూపంతో మా దృష్టి సాకారమవుతుందని నేను ఆశిస్తున్నాను" అని నాసా లో-బూమ్ ఫ్లైట్ డెమాన్‌స్ట్రేటర్ ప్రాజెక్ట్ మేనేజర్ కాథీ బామ్ అన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com